నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 4-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:2 పేజీలు:6 వెల: రూ.1/-

సీఎం కేసీఆర్‌ను కలిసిన టీఎన్జీవోలు, టీజీవోల ప్రతినిధులు

హైదరాబాద్, ఆగష్టు 3: అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను టీఎన్జీవోలు, టీజీవోల ప్రతినిధులు గురువారం కలిశారు. ఉద్యోగుల వేతన సవరణ, ఆరోగ్య పథకంపై చర్చించారు. వేతన సవరణ కమిషన్‌తో పాటు మధ్యంతర భృతిపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ అంశంపై త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆరోగ్య పథకం అమలు చేస్తామన్నారు. అలాగే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బీటీఎన్‌జీవోస్ హౌసింగ్ సొసైటీ భూమి కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేకు అలహాబాద్ హైకోర్టు గ్రీన్ సిగ్నల్

లక్నో ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉత్తరప్రదేశ్ వారణాసి లో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న వివాదాస్పద జ్ఞానవాపి మసీదు పై అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే కొనసాగించేందుకు భారత పురావస్తు శాఖకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. అయితే, మసీదులో సర్వే చేసేటప్పుడు నిర్మాణాలకు ఎలాంటి నష్టం జరకూడదని స్పష్టం చేసింది.జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి జిల్లా కోర్టు జులై 21న తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారులు జులై 24న సర్వే ప్రారంభించారు. అయితే, దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సర్వేపై రెండు రోజుల పాటు స్టే విధించింది. వారణాసి కోర్టు తీర్పుపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలోనే మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. సర్వేకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యాయప్రయోజనాలదృష్ట్యాజ్ఞానవాపి మసీదులో సర్వే జరపడం అవసరమని పేర్కొంది.

పార్లమెంట్‌లో కొనసాగుతున్న మణిపూర్ ప్రకంపనలు

– రాజ్యసభ నుంచి విపక్షం వాకౌట్

న్యూఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పార్లమెంట్‌లో మణిపూర్ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈశాన్య రాష్ట్రంలో హింసాకాండపై చర్చకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో గురువారం విపక్షాలు ఆందోళన చేపట్టాయి. మణిపూర్ అంశాన్ని లేవనెత్తేందుకు స్పీకర్ అంగీకరించకపోవడంతో కాంగ్రెస్, ఆర్జేడీ, టీఎంసీ, ఆప్, సీపీఐ, సీపీఎం సహా విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి.ప్రధాని సభకు రావాలని కోరుతూ వాకౌట్‌కు ముందు విపక్ష ఎంపీలు సభలో నినాదాలతో హోరెత్తించారు. మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని కోరుతూ గత కొద్దిరోజులుగా విపక్షాల ఆందోళనతో పార్లమెంట్ ఉభయసభలూ దద్దరిల్లుతున్నాయి. ఈ వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ గురువారం రెండోసారి విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.మరోవైపు లోక్‌సభలోనూ మణిపూర్ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. కాగా, మణిపూర్, హరియాణలో హింసాకాండపై బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో బీజేపీనే గందరగోళం సృష్టిస్తోందని, కాషాయ నేతలకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని మండిపడ్డారు. బీజేపీ ఎంపీలు పార్లమెంట్ను అపహాస్యం చేస్తున్నారని, ఆ పార్టీ ప్రతి చోటా విభజించి పాలించే రాజకీయాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.

జర్నలిస్ట్ భవనానికి స్థలం కేటాయించడం పట్ల హర్షం

–వేములవాడ ప్రెస్ క్లబ్ (143) అధ్యక్షులు మహమ్మద్ రఫీ

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ జర్నలిస్ట్ భవన నిర్మాణానికై, తెలంగాణ రాష్ట్రం కోసం హైదరాబాద్ లోని ఉప్పల్ భాగాయత్ ప్రాంతంలో రెండు వేల గజాల స్థలాన్ని కేటాయించడం పట్ల వేములవాడ ప్రెస్ క్లబ్ (143) అధ్యక్షులు మహమ్మద్ రఫీ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు కి, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ క ల్వకుంట్ల తారక రామారావు కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. స్థల కేటాయింపు విషయంలో తన వంతుగా ఎంతో కృషి చేసిన మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీ అల్లం నారాయణ కి మహమ్మద్ రఫీ అభినందనలు తెలిపారు. స్థలం కేటాయింపుపై వేములవాడ ప్రెస్ క్లబ్ (143) సబ్యులందరూ తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.

నేటి కందం– నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ నిరాదించిది సాగరు
ప్రారంభము చేసినట్టి పర్వదినంబున్
తొలుత మదిలో దలచుము
నిరాజన మొసెద "తింజనిరు"లకు వెసనన్!!

(4–8–1967 నాగార్జున సాగరు ప్రారంభించబడి కుడి, ఎడమ కాలువలకు నీరందించిన రోజు...)

–రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

ఎమ్మెల్యే సాయన్న మృతికి అసెంబ్లీలో సంతాపం.. ఆయన లేని లోటు తీర్చలేనిదన్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆగష్టు 3: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభమైన అనంతరం అసెంబ్లీ దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పించింది. అనంతరం సభలో సీఎం కేసీఆర్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు రాజకీయాల్లో శాసన సభ్యుడిగా, ఇతర అనేక హోదాల్లో పని చేశారన్నారు. ఆయన వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉందన్నారు.

ఎటువంటి సందర్భంలోనైనా చిరునవ్వుతో చాలా ఓపికతో ఉండేవారని, అందరితో కలుపుగోలుగా ఉండేవారని సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారన్నారు. సాయన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తాను ముఖ్యమంత్రిని అయ్యాక.. అనేక సందర్భాల్లో ఏదైనా ప్రయత్నం చేసి హైదరాబాద్ జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్‌ను కలిపేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. కంటోన్మెంట్ ప్రజలకు చాలా తపనపడేవారన్నారు. అనేక సందర్భాల్లో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపాం.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి కంటోన్మెంట్లను నగరపాలికల్లో కలపాలని ఆలోచిస్తుందన్న శుభవార్త అందింది. ఆ రకంగానైనా సాయన్న కోరిక నెరవేరాలని కోరుకుంటున్నానన్నారు. సాయన్న నిజామాబాద్ జిల్లాలో జన్మించారని, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో సెటిలై.. వ్యాపారవేత్తగా ఉన్నారన్నారు. ఆయన వివాదరహిత నేతల్లో ఆయన ఒకరని, ఆయన కూతురు సైతం నగరంలో కార్పొరేటర్‌గా సేవలందించిందన్నారు. సాయన్న కుటుంబం తమ కుటుంబంలాంటిదన్నారు. ఆయన లేని లోటు తీరనిదని, కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తాం.. డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి మంత్రి కేటీఆర్ హామీ

హైదరాబాద్, ఆగష్టు 3:జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ అంశం ముఖ్యమంత్రి కేసీఆర్ పరిశీలనలో ఉందన్నారు. అసెంబ్లీలో గురువారం మంత్రి కేటీఆర్‌ను డెక్కన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) అధ్యక్షులు బొల్లోజు రవి, ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, డైరెక్టర్లు దేగ కుమార్, ప్రతాప్ రెడ్డి, దండా రామకృష్ణ, సలహాదారు విక్రమ్‌రెడ్డి, సభ్యులు వేములపల్లి రాజు, పోలంపల్లి ఆంజనేయులు కలిశారు.

ఈ సందర్భంగా వారు తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కేటీఆర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డీజేహెచ్ఎస్ గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తొలి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ డీజేహెచ్ఎస్ అని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కాగా, జర్నలిస్టులకు ఇంటి స్థలాల విషయంపై సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతానని పేర్కొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నీలి విప్లవం : ఎమ్మెల్యే ముఠాగోపాల్

హైదరాబాద్, ఆగష్టు 3: మత్స్యకారుల్లో జీవితాల్లో వెలుగు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. తెలంగాణ గంగ తెప్పోత్సవ ఆధ్వర్యంలో ఈ నెల 20 న జరగబోయే గంగ తెప్పోత్సవం బోనాల పండుగకు సంబంధించిన వాల్ పోస్టర్ బ్యానర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న బేస్తల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం ఉచితంగా చేపలను అందిస్తుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూనే బేస్త వారికి అనేక సౌకర్యాలు కల్పించారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే చేపల వృత్తిని పెంచడం, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ నీలి విప్లవాన్ని తీసుకొచ్చారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో యువజన విభాగంనాయకుడు మురాజయసింహ, గంగ తెప్పోత్సవం కమిటీ అధ్యక్షుడు మల్లు మహేందర్, సహాయ కార్యదర్శి గుండు జగదీశ్ బాబు, నాయకులు బి.రాజు, బాబురావు, సురేశ్, అనీష్, కొండల్, నర్సింగ్ ప్రసాద్, రామచందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాలో దంచికొట్టిన వానలు.. అత్యధికంగా 75 శాతం వర్షపాతం నమోదు

హైదరాబాద్, ఆగష్టు 3: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఈ సీజన్‌లో నిర్మల్ జిల్లాలో వానలు దంచికొట్టాయి. సాధారణ వర్షపాతం కంటే అత్యధికంగా 75 శాతం వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో జిల్లాల్లో కూడా అధిక వర్షపాతం నమోదైంది.

నిర్మల్ జిల్లాలో జూన్ 1 నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు సాధారణంగా 503 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. కానీ 857 మి.మీ. వర్షపాతం నమోదైంది.

అత్యధికంగా 75 శాతం వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. బాసర, సారంగాపూర్, నిర్మల్ రూరల్, సోన్, దస్తురాబాద్ మండలాలు మినహా మిగిలిన మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది.

ఆదిలాబాద్ జిల్లాలో 560 మి.మీ. సాధారణ వర్షపాతానికి గానూ 811 మి.మీ. వర్షపాతం నమోదైంది. అధికంగా 45 శాతం వర్షపాతం నమోదైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 551 మి.మీ. వర్షపాతానికి గానూ 718 మి.మీ. వర్షపాతం నమోదైంది. మంచిర్యాల జిల్లాలో 29 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 499 మి.మీ. కాగా, 643 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేసి వరి నారుమళ్లు పోసుకున్నారు. పత్తి, సోయా, ఎర్రజొన్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

తెలంగాణలో రైతుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం

–మొదటి రోజు రూ. 37 వేల నుంచి రూ. 41 వేల మధ్య ఉన్న రైతుల రుణాలు మాఫీ

–దీంతో 44,870 మంది రైతులకు లబ్ధి

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలో రైతుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమైంది. రుణమాఫీ చెల్లింపులకు ఆర్థిక శాఖ నుంచి రూ. 167.59 కోట్లు విడుదలయ్యాయి. గురువారం రూ. 37 వేల నుంచి రూ. 41 వేల మధ్య ఉన్నరైతుల రుణాలు మాఫీ అయ్యాయి. దీంతో 44,870 మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంటరుణాల మాఫీని పూర్తిచేయనున్నట్టు సీఎం కేసీఆర్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.లక్షలోపు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని 2014లో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ తు.చ తప్పకుండా నెరవేర్చారు. 2018లో మరోసారి రుణమాఫీ హామీ ఇచ్చారు.2014లో ఇచ్చిన హామీ మేరకు రూ. 36 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేశారు. తాజాగా మిగిలిన రుణాల మాఫీకి పచ్చజెండా ఊపారు. రుణమాఫీ పున:ప్రారంభ ప్రక్రియ గురువారం నుంచే ప్రారంభించాలని, మొత్తం రుణాలను 45 రోజుల్లోగా అంటే సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తిచేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును సీఎం ఆదేశించారు. రుణాల చక్రబంధంలో ఇరుక్కొని రైతులు పడే కష్టాలు అన్నీఇన్నీ కావు. అందుకే రైతులను రుణ విముక్తి చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ పంట రుణాల మాఫీని అమలు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి ఎన్నికల్లోనే రూ.లక్ష వరకు పంట రుణాల మాఫీని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడత ప్రభుత్వంలో మొత్తం 35.31 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల పంట రుణాలను మాఫీ చేశారు.ఈసారి సుమారు 29.61 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.19 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనున్నది. తొలి రెండు దఫాల్లో మొత్తం 40.74 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.17,351 కోట్ల పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. తాజా రుణమాఫీని కూడా కలిపితే ఇది సుమారు రూ.36 వేల కోట్లకు చేరనున్నది. తాజా రుణమాఫీతో సుమారు 29.61 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనున్నది.

ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకురావాలి

– వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపు

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకురావాలని, దాంతో మరొకరికి పునర్జన్మను ప్రసాదించినటవుతుందని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 13వ జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా జీవన్ దాన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో అవయవ దానం చేసిన కుటుంబాలను మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ వాణీదేవి, ఎమ్మెల్సీ ప్రభాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ అత్యధిక అవయవ దానాలు జరిగిన రాష్ట్రంగా తెలంగాణ సాధించిన ఘనతను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అందన్నారు. నేడు ఢిల్లీలో జరిగే జాతీయ అవయ వదాన కార్యక్రమంలో తెలంగాణ ప్రతినిధులు కేంద్ర ఆరోగ్య మంత్రి చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకుంటుందన్నారు. ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, కల్పించిన మౌలిక సదుపాయాలతోనే ఇది సాధ్యమన్నారు.

వరదలపై ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయం చేస్తున్నాయి

–వ్యవసాయ శాఖా మంత్రి ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వరదలపై ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయం చేస్తున్నాయని మంత్రి ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. మండలిలో వర్షాలు, వరదలపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఇందులో మంత్రి వేముల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా భారీ వర్షాలు కురిశాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ముందే ఊహించలేమని, ఆపలేమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఫోర్స్‌గా నిలబడ్డారన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యేలు సహాయక చర్యల్లో పాల్గొన్నారని, వరద ప్రాంతాలను పరిశీలించారన్నారు. వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారని చెప్పారు. వర్షాలు, వరదలపై మండలిలో ప్రభుత్వం ప్రకటన చేసింది. వర్షాలతో 139 గ్రామాల ప్రజలను, 157 సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. 7,870 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 756 చిన్న తరహా సాగునీటి చెరువులకు గండ్లు పడ్డాయని పేర్కొంది. చెరువుల పునరుద్ధరణకు రూ.171.1కోట్లు అవసరమని, 488 రాష్ట్ర రహదారులు, 29 జాతీయ రహదారులు పునరుద్ధరించినట్లు చెప్పింది. తాత్కాలిక పునరుద్ధరణకు రూ.253.77కోట్లు అవసరమని, శాశ్వత పునరుద్ధరణకు 1777.47 కోట్లు అవసరమని చెప్పింది. పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి 1517 రోడ్లు దెబ్బతిన్నాయని, తాత్కాలిక పునరుద్ధరణకు రూ.177.1కోట్లు అవసరమని తెలిపింది. శాశ్వత పనుల కోసం రూ.1339.03 కోట్లు అవసరమని పేర్కొంది. ఆగస్టు 8వ తేదీ వరకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేసింది.

మూడు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణతోపాటు పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వం తరపున మంత్రులు హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లు భట్టి విక్రమార్క, ఎంఐఎం తరపున అక్బరుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. ఈ భేటీలో మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది.ఈ సందర్భంగా ఎక్కువ రోజులు సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు కోరాయి. అయితే పని దినాలు కాదు, పని గంటలపై చూడాలని మంత్రి హరీశ్ రావు)అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రభుత్వ చర్యలపై చర్చించాలని నిర్ణయించారు. సమావేశాల్లో ప్రభుత్వం దాదాపు పది బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. శుక్రవారం వరదలు, శనివారం పలు బిల్లులపై చర్చించనున్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి గంగుల

హైదరాబాద్, ఆగష్టు 3:రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తుందని, రేషన్ డీలర్ల సంక్షేమం కోసం సైతం తీవ్రంగా కృషి చేస్తున్నారని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, రేషన్ డీలర్ల గౌరవాధ్యక్షుడు దేవేందర్ రెడ్డితో కలిసి రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘాల జేఏసీ ప్రతినిధులతో బేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014కు ముందు కేవలం క్వింటాలుకు 200రూ. మాత్రమే ఉన్న కమీషన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా దృక్పథంతో 900 రూపాయలకు పెంచడంతో పాటు అనేక సంక్షేమ చర్యలు తీసుకున్నారని మంత్రి తెలియజేసారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకొచ్చారు.

రేషన్ పోర్టబులిటీ ఇతరత్రా కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లు గణనీయంగా ఆదాయం కోల్పోయారని, వారికి గౌరవ ప్రదమైన కమిషన్ వచ్చేలా చేయాలని కోరారు. దీంతో గ్రామీణ, మున్సిపల్, కార్పొరేషన్ పరిధుల్లోని రేషన్ డీలర్లకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి గంగుల వారితో పేర్కొన్నారు. అలాగే రేషన్ డీలర్ల సమస్యలపై కూలంకషంగా చర్చించి వారి అంశాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి హామీనిచ్చారు.

మణిపూర్ ఆవేశాగ్నికి రాజకీయ పార్టీలు ఆజ్యం పోస్తున్నాయా ?!

(మణిపూర్ మంటలకు మూడు నెలలు అయిన సందర్భంగా)

మణిపూర్‌లో జరిగిన హింసాత్మక ఘటనలు, ముఖ్యంగా మహిళల్ని వివస్త్రల్ని చేసి నగ్నంగా ఊరేగించిన అమానుష అమానవీయ పౌర భయానక చర్యలకు స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించి పాలకుల అలసత్వాన్ని ఎండగడుతూ ప్రత్యేక దర్యాప్తుకు ఆలోచిస్తున్నామని తెలపడం నేటి దుర్భర పరిస్థితులకు అద్దం పడుతున్నది. ఈశాన్య భారతంలోని మణిపూర్ రాష్ట్రం జనాభా 3.22 మిలియన్ల వరకు ఉంటుంది.

ఈ రాష్ట్ర లోయ ప్రాంతంలో మెజారిటీ మెయితీ హిందువులు (కొంత మంది ఇతర జాతులు/మతాలు), మైనారిటీలో కుకీలతో పాటు 30కి పైగా ఇతర గిరిజన తెగలు జీవనం గడుపుతున్నారు. గిరిజన తెగలు, లోయలోని మెయితీలకు సంబంధించిన మిలిటెంట్ గ్రూపుల మధ్య 1947 పూర్వం నుంచే తరుచుగా అనేక జాతి సంఘర్షణలు జరగడం, తాత్కాలికంగా సమసిపోవడం చూస్తున్నాం. దాదాపు 60 శాతం మెయితీ మెజారిటీ కలిగిన మణిపూర్ రాష్ట్రంలో మెయితీల చేతిలో పాలన వగ్గాలు కొనసాగుతుండడం, అల్పసంఖ్య కూకీ/నాగా/జో (40 శాతం) ఇతర గిరిజనులకు ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో రెండు జాతుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతున్నది.

కుకీ మెజారిటీగా ఉన్న కొండ ప్రాంతంలో మెయితీ వర్గ కుటుంబాలను, అదే విధంగా మెజారిటీ మెయితీలు ఉన్న లోయ ప్రాంతంలో కుకీలను నిర్దాక్షిణ్యంగా కాల్చి వేయడం, ప్రజలను హింసించడం, ఇండ్లు తగలబెట్టడం, మహిళల్ని వివస్త్రల్ని చేయడం, మానభంగాలకు కూడా వెనకాడకపోవడం లాంటి దుర్ఘటనలు రిపోర్టు అవుతున్నది. మెయితీ వర్గానికి చెందిన మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్. బిరేంద్ర సింగ్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణలను అదుపు చేసే ప్రయత్నాలల్లో పూర్తిగా విఫలమయ్యిందని పలువురు వాపోతున్నారు.

పోలీసు క్యాంపుల్లోంచి ఆయుధాల అపహరణ:

గత మూడు నెలలుగా వర్గ విద్వేషాలతో మణిపూర్ పెను మంటల్లో కుతకుత ఉడుకుతోంది. పోలీసు స్టేషన్లు, పోలీసు/సాయుధ దళాల క్యాంపుల నుంచి వేల సంఖ్యలో ఆత్యాధునిక ఆయుధాలను లాక్కెల్లి వైరి వర్గాలను కాల్చివేయడం, గృహ దహనాలు, హత్యలు, అత్యాచారాలు, జుగుప్సాకర నేరాలు, మహిళలపై లైంగిక వేధింపులు యద్దేచ్ఛగా చేసే దుస్థితికి చేరడం అత్యంత హేయనీయం, కడు విచారకరం. అల్లరి మూకలపై ఉక్కుపాదం మోపడంలో ప్రభుత్వ యంత్రాంగం, కేంద్ర సాయుధ బలగాలు కూడా విఫలం కావడంతో నేటికీ దారుణ దాడులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం తమపై సవతి తల్లి ప్రేమను కుమ్మరిస్తున్నదని, అటవీ రక్షిత ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుపై కుకీ వర్గీయులు గతం నుంచే నిరసన గళాలు వినిపించడం మనకు తెలుసు. ఈ సమయంలో సంకుచిత ప్రయోజనాలకు మణిపూర్‌లోని అసాంఘీక శక్తులు మానవత్వానికి మంటలు పెడుతున్నారు. ప్రభుత్వాలు, బాధ్యతగల పౌర సంఘాలు ఇరుపక్షాల మధ్య నిలిచి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపని యెడల మణిపూర్ ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడానికి ఎంతో దూరం లేదనే హెచ్చరికలు కూడా వింటున్నాం.

ఎస్టీ రిజర్వేషన్ల అంశంతో మొదలైన గొడవలు:

ఇటీవల స్థానిక కోర్టు మెయితీలకు షెడ్యూల్డ్ కాస్ట్ (ఎస్‌టీ) హోదా అనుమతించడంతో మైనారిటీ కుకీలు అగ్గి మీద గుగ్గిలం అయ్యారు. తమ కొండ ప్రాంతంలో మెయితీలు భూములను కొనుగోలు చేయడం, కొండ ప్రాంత ఖనిజ సంపదపై కన్నేయడం, ఉద్యోగాలను కొల్లగొట్టి తమ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చని భావించి ఆ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఘర్షణలు ప్రారంభించారు. ఈ కోర్టు తీర్పుతో కుకీల ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు, భూములను మెయితీలు లాక్కుంటారని కుకీలు భావించడంతో జాతి పోరు తీవ్రస్థాయిలో సాగుతున్నది. ఇప్పటికే తమను మైనారిటీ క్రిస్టియన్లుగా భావించి మెజారిటీ హిందూ మెయితీలు కుకీలపై దాడులు, ఇండ్లకు మంటలు పెట్టడం, కుకీలను హింసించడం జరుగుతున్నట్లు కుకీలు రెచ్చిపోతున్నారు. 03 మే 2023న ప్రారంభమైన ప్రస్తుత పోరు గత మూడు నెలలుగా భీకర యుద్ధంలా తలపిస్తున్నది. మెజారిటీ మెయితీ పక్షాలు కూకీ తెగలను తీవ్రవాదులుగా భావించి వారి ప్రార్థనాస్థలాలైన 250కి పైగా చర్చిలను ధ్వంసం చేశారని కుకీలు ఆరోపిస్తున్నారు.

అమానవీయ ఘటనలు:

ఇటీవల సుప్రీమ్ కోర్టు చొరవ తీసుకొని రాష్ట్ర కోర్టు ఇచ్చిన రిజర్వేషన్ తీర్పుకు స్టే ఇచ్చినప్పటికీ పరిస్థితులు అదుపులోకి రాకపోగా మరింత భీకరంగా కొనసాగడం కొంత భయాన్ని కలిగిస్తున్నది. కుకీ గిరిజన గ్రామాలకు నిప్పంటించడం, వేల మంది కుకీలను హింసించడంతో, కుక్కలు కూడా ప్రతిఘటిస్తూ హిసాత్మక ఘటనలకు పూనుకోవడంతో ఇరుపక్షాలకు చెందిన 140 మంది అమాయక ప్రజలు మరణించడం, వేల మంది గాయపడడం, కొన్ని మానభంగ కేసులు నమోదు కావడం లాంటి భయానక, అవమానకర పరిస్థితుల్లో తమ ఆవాసాలు వదిలి 60,000 మంది ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు వలస పరుగులు తీస్తున్నారు.

. నేటికీ మణిపూర్‌లో ఇంటర్నెట్ సౌకర్యాలను నిలిపి వేత కొనసాగుతున్నది. కుకీ వర్గ ఇద్దరు మహిళల్ని వివస్త్రలను చేసి హింసిస్తూ నడి రోడ్డు, పొలాల్లో నగ్నంగా నడిపించడమే కాకుండా సామూహిక మానభంగాలు చేశారని కాంగ్‌పోక్పి జిల్లాలో 04 మే 2023 జరిగిన దుర్ఘటన నాటి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మణిపూర్ మంటలకు ఆజ్యం పోసినట్లు కావడంతో పాటు యావత్ భారతం సిగ్గుతో తలదించుకుంది.

మెయితీ వర్గీయుల దాడులతో తాము అభద్రతకు లోనవుతున్నామని, తమకు ప్రత్యేక రాష్ట్రం లేదా పాలన కావాలని, తమకు పూర్తి న్యాయం జరగాలంటే కుకీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కుకీ వర్గీయులు భీష్మించుకొని పోరాడుతున్నారు. ఇదే అదనుగా పొరుగు దేశాల పౌరుల అక్రమ చొరబాట్లు, అసాంఘీక శక్తులు రెచ్చిపోవడం, దేశాన్ని అస్థిర పరచే మూకలు పడగ విప్పడం లాంటి అవాంచనీయ, ప్రమాదకర ఘటనలు కూడా జరిగే అవకాశాలను కూడా కట్టడి చేయడం ప్రాధాన్య అంశంగా తీసుకోవాలి.

సుప్రీమ్ కోర్టు చురకలు:

కేంద్రంలో, రాష్ట్రంలో భాజపా సర్కార్లు ఉండడంతో ఆ పార్టీ డబుల్ ఇంజన్ ప్రభుత్వాల మీద బాధ్యత ఎక్కువగా ఉందని, ఇటీవల హోంశాఖామంత్రి అమిత్ షా మణిపూర్ పర్యటన చేసి గవర్నర్ నేతృత్వంలో 'శాంతి కమిటీ'ని ఏర్పాటు చేసి, చర్చలు జరిపినా పరిస్థితుల్లో ఏ మార్పు రాకపోవడం, ప్రధాని ఈ పోరు పట్ల ఇప్పటి వరకు మాట్లాడకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

మహిళల సామూహిక మానంభంగాల ఘటనకు స్పందించిన ప్రధాని ఈ ఘటనకు కారణమైన వారిని వదిలేదిలేదని విశ్వాసం ప్రకటించడం చూసాం. ఈ అమానవీయ ఘటనలకు స్పందించిన సుప్రీమ్ కోర్టు నేటి హింసాత్మక పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరిక చేయడం వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం.

అవిశ్వాస తీర్మానం కాదు మణిపురీ ప్రజల విశ్వాసాన్ని గెలవాలి:

పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు మణిపూర్ పరిస్థితులు దిగజారడం సమైక్య భారతానికి మంచిది కాదు. రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు గెలవడం కావాలి, సమస్య పరిష్కారం కాదు. ఒకరి మీద మరొకరు బురదజల్లుకోవడం, వర్గాల వారీగా ప్రజలను విభజించడం అనాదిగా జరుగుతూనే ఉంది. నేడు వదంతుల వ్యాప్తిని అరికట్టాలనే నెపంతో అంతర్జాల సేవలను నిషేధించడం కూడా సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, చర్చలకు ద్వారాలు తెరిచే ప్రయత్నాలు చేయడమే సంక్షోభానికి చికిత్స అని పాలకులు నమ్మాలి. ఓటు రాజకీయాలతో ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడం ఖండనీయం. ప్రత్యేక పాలనకు కుకీలు పట్టుబట్టడం, మెయితీలు మణిపూర్ సమగ్రత పాటలు పాడడంతో చర్చలు ఒక కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. మణిపూర్ రాష్ట్రంలో సత్వరమే శాంతి నెలకొనాలని, మంటలపై చర్చల నీళు చల్లి సమైక్య మణిపురాన్ని పునర్ నిర్మించుటలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు తమ తమ పాత్రలను పోషించాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఘన్పూర్‌ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

ఆదిలాబాద్, ఆగష్టు 3:ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఘన్పూర్ గ్రామపంచాయతీని గురువారం ఆదిలాబాద్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ కుశుబు గుప్తా సందర్శించారు.

అడిషనల్ కలెక్టర్ మొదటిసారిగా రావడంతో ఆమెకు సర్పంచ్ పంద్రాలత, ఎంపీపీ జయవంతరావు, అధికారులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

అనంతరం అడిషనల్ కలెక్టర్ గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించి పంచాయతీలో చేపట్టిన పల్లె ప్రగతి పనులను పరిశీలించారు.

నర్సరీ క్రిమిటోరియం పారిశుద్ధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ పంద్రాలత, అధికారులతో పలు విషయాలపై అడిషనల్ కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయవంత్ రావు, డిఎల్పిఓ బిక్షపతి గౌడ్, ఎంపీడీవో తిరుమల ఎంపీఓ కన్నాజి మహేష్ కుమార్, ఈజిఎన్ ఏపీవో రజినీకాంత్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఎన్.విట్టల్ కన్నుమూత పట్ల సంతాపాన్ని తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 3:ప్రభుత్వంలో పనిచేసినటువంటి అధికారి శ్రీ ఎన్. విట్టల్ కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దు:ఖాన్ని వ్యక్తం చేశారు." శ్రీ ఎన్. విట్టల్ గారి ని ఒక విశిష్టమైనటువంటి ప్రభుత్వోద్యోగి గాను, విభిన్న రంగాల లో భారత దేశం యొక్క వృద్ధి పురోగమనానికి దోహదపడినటువంటి అధికారి గాను స్మరించుకోవడం జరుగుతుంది. ఆయన గుజరాత్ లో పనిచేసిన కాలం లో ఆ రాష్ట్రం యొక్క అభివృద్ధి లో కూడా ఒక కీలకమైన పాత్ర ను పోషించారు. ఆయన ఇక లేరని తెలిసి బాధ పడ్డాను. ఆయన కుటుంబానికి మరియు ఆయన యొక్క మిత్రుల కు ఇదే నా సంతాపం. ఓమ్ శాంతి." అని పేర్కొన్నారు.

సిటీ స్కాన్ సేవలను ప్రారంభించిన ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

సంగారెడ్డి, ఆగస్టు 3 (నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి, కంది మధ్య జాతీయ రహదారిలో గల హోప్ న్యూరో మరియు కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ల్యాబ్, సిటీ స్కాన్ సేవలను ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా గురువారం నాడు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ శ్యాంసుందర్, శంకర్రావు లు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, టిఆర్ఎస్ నేతలు జయపాల్ రెడ్డి, విజేందర్రెడ్డి, వెంకటేశ్వర్లు, బిచ్చయ్యలు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నుండి అనేకమైన ప్రాణాంతకమైన రోగాల చేత బాధపడుతున్న సందర్భంలో హైదరాబాద్ కు చేరుకునే వరకు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. గుండె నొప్పులకు సంబంధించిన రోగులు స్కానింగ్ తీసుకోవాలంటే హైదరాబాద్ వెళ్ళవలసి వచ్చేది. హోప్ న్యూరో మరియు కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో సిటీ స్కాన్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన డాక్టర్లను, సిబ్బందిని అభినందించారు. ఇక్కడ ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి, ఎంతోమంది ప్రాణాలను రక్షించేందుకు మీరంతా కష్టపడి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సిటీ స్కాన్ ల్యాబ్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, డాక్టర్లు, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని పది లక్షలకు పెంచాలి

జడ్చర్ల ఆగష్టు 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);డిజిటల్ లేబర్ కార్డు కలిగిఉన్న భవననిర్మాణ కార్మికులకు పలు ప్రమాదఆకరమైన వ్యాధులకు రోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రకటించడాన్ని బీసీ సేన తరఫున స్వాగతిస్తున్నట్లు బీసీ సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఆకుల చంద్రమౌళి తెలిపారు. జడ్చర్ల మండల విద్యావానుల కేంద్రం ఆవరణలో బిసి సేన ముఖ్య నాయకులు సమావేశంలో బీసీ సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురభి విజయ్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో అత్యంత నిరుపేదలే పని చేస్తారని కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని పది లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల కుమార్తెల పెళ్లిలకు రాష్ట్ర ప్రభుత్వం 30 వేల రూపాయల నుండి లక్ష యాభై వేల రూపాయలకు పెంచాలని, పని ప్రదేశంలో కార్మికునికి ఏదైనా ప్రమాదం జరిగితే ఉచిత చికిత్స తో పాటు ఐదు లక్షల ఎక్స్ గ్రేసీయా అందించాలని , కార్మికుల పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా చదివించాలని చదువు పూర్తి చేసిన యువతకుఉపాధి కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీసీసేన నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, మండల అధ్యక్షులు బొల్లె మోని నిరంజన్, కార్మిక విభాగం మండల అధ్యక్షులుఆకుల చంద్రమౌళి,జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, కట్ట మురళి మండల కార్యదర్శి సురభి రఘు,రమేష్,సురభి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

–పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జగదాంబ డిమాండ్

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గారికి భారతరత్న ఇవ్వాలని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జగదాంబ డిమాండ్ చేశారు.

బుదవారం పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మారక సభలో పింగళి వెంకయ్య గారికి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు జగదాంబ మాట్లాడుతూ పింగళి వెంకయ్య జయంతిని వంద సంవత్సరాలు పూర్తి చేసిన ఘనత తమ ట్రస్ట్ కే చెందుతుందని తెలిపారు జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవం అయిన 1921 సంవత్సరంమార్చ్ 31 నుండి ఏప్రిల్ రెండు వరకు ప్రభుత్వం అధికారికంగా సెలవు దినం ప్రకటించాలని ఆమె కోరారు అంతేకాకుండా దాతలు ముందుకు వచ్చి ఈ యొక్క ట్రస్టు చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి గారు ట్రస్ట్ చైర్మన్ జగదాంబ గారిని ఫోన్లో పరామర్శించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ ఐజాక్ రాజ్ మరియు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మరియు ట్రస్టు సభ్యులు సీతారత్నం నాదెళ్ల అన్నపూర్ణ శ్యామలరావు మేఘన శ్రీకాంత్ అనుదీప్ సాయికిరణ్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేసిన చింతా ప్రభాకర్

సంగారెడ్డి, ఆగస్ట్ 3 (నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో కొండాపూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ. 682500/– రూపాయల విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది అని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారింది అన్నారు. సిఎం కెసిఆర్ పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు అని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సిఎం సహాయ నిధి నుంచి అందివ్వడం జరిగిందన్నారు. ఇకపై కూడా ఎక్కువ మొత్తంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్, శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ ప్రభూ, కొండాపూర్ వైస్ ఎంపీపీ, వెంకటేశ్వర్లు, మధుసూదన్, ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచ్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ముగ్గురు మృతి

అమరావతి, ఆగష్టు 3:విద్యుత్ షాక్ తో ముగ్గురు మృతిచెందిన విషాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది. సంతకవిటి మండలం సోమన్నపేటలో కరెంట్ షాక్‌తో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. గ్రామానికి చెందిన రామినాయుడు ఇంటి నిర్మాణ పనులు చేసేందుకు భవన నిర్మాణ కార్మికులు వచ్చారు. కొత్త ఇంటికి స్లాబ్ నిమిత్తం ఐరన్ రాడ్లను అమర్చే క్రమంలోపట్టుకున్న ఇనుప చువ్వకు ప్రమాదవశాత్తు దగ్గరలో ఉన్న విద్యుత్ తీగలకు తగిలింది. వెంటనే ఇద్దరు విద్యుదాఘాతానికి గురయ్యారు.ఆ వెంటనే ఆ దగ్గరలోనే ఉన్న అంగన్వాడీ ఆయా రియమ్మ వారిని కాపాడేందుకు ప్రయత్నించింది. కానీ ఆమెకు కూడా కరెంట్ షాక్ తగలింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం
హైదరాబాదు

ఆహ్వానం

కీ॥శే॥ మండలి వెంకట కృష్ణారావు
సంస్కృతి పురస్కార ప్రదానోత్సవం
2023

ముఖ్య అతిథి : మాన్యశ్రీ జస్టిస్. డా॥ నూతలపాటి వెంకట రమణ
సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి
అధ్యక్షులు : ప్రొ॥ తంగెడ కిషన్‌రావు
ఉపాధ్యక్షులు, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
విశిష్ట అతిథి : శ్రీ బి. వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు
తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం, హైదరాబాదు.
ఆత్మీయ అతిథి : డా॥ మండలి బుద్ధప్రసాద్
పూర్వ ఉపసభాపతి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ
పురస్కార గ్రహీత : యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ (యుక్రా), లండన్
శ్రీ సత్య ప్రసాద్ కిల్లి, వ్యవస్థాపక చైర్మన్
తేదీ, సమయం : 05-08-2023, శనివారం మ॥ 3:00 గం.లకు
వేదిక : డా॥ నందమూరి తారక రామారావు కళామందిరము
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాదు

ఈ కార్యక్రమానికి విచ్చేసి సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

ఆచార్య వై. రెడ్డిశ్యామల
డైరెక్టర్ ఐసీ

ఆచార్య భట్టు రమేష్
రిజిస్ట్రార్

కీ.శే. మండలి వెంకట కృష్ణారావు

తెలుగుజాతికి సదా స్మరణీయుడైన మహోన్నత నాయకుడు మండలి వెంకట కృష్ణారావుగారు. వారు అతి చిన్న వయసులోనే రాజకీయరంగంలో ప్రవేశించి పార్లమెంటు సభ్యులయ్యారు. కీ.శే. పి.వి. నరసింహారావుగారి మంత్రివర్గంలోనూ, కీ.శే. జలగం వెంగళరావుగారి మంత్రివర్గంలోనూ, కీ.శే. విజయభాస్కరరెడ్డి గారి మంత్రివర్గంలోనూ రాష్ట్ర మంత్రిగా తెలుగువారికి విశిష్ట సేవలందించారు. వీరు ప్రముఖ గాంధేయవాది. పేద, బడుగు వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారు. రాజకీయాలను సంఘ సేవగా మలుచుకొని విజయం సాధించారు. 1975 ఏప్రిల్‌లో హైదరాబాదులో వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల కార్యనిర్వాహకుడుగా వ్యవహరించి తెలుగువారి ఐక్యతను ప్రపంచానికి చాటారు. మహాసభల తీర్మానం మేరకు రాష్ట్రేతర ప్రాంతాల్లో, విదేశాల్లో నివసిస్తున్న తెలుగు వారి విద్యాసాంస్కృతిక అవసరాలు తీర్చడానికి, ఆయా ప్రాంతాల్లో తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ, పరివ్యాప్తికి అంతర్జాతీయ తెలుగు సంస్థను స్థాపించి, వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రపంచంలోని తెలుగువారందరితో సంప్రదింపులు జరిపి, వారి బాగోగులు తెలుసుకొని వారందరినీ ఒకే వేదికపై నిలిపి, తెలుగుజాతి వికాసానికి, తెలుగు భాషాసంస్కృతుల అభివృద్ధికి తన జీవితాన్ని ధారపోశారు. ఆనాడు తెలుగునాట అన్ని రంగాలలో ప్రాచుర్యం పొందిన కళాకారులను, కవులను, జాతీయ నాయకులను భావితరాల వారికి అందించాలనే సత్సంకల్పంతో 'భరతరాల తెలుగుజాతి' ప్రదర్శనను ఏర్పాటు చేసి, స్ఫూర్తినిచ్చారు. వారి స్మృత్యర్థం అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి మండలి వెంకట కృష్ణారావు గారి పేరు పెట్టడం జరిగింది. అటువంటి మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రేతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణ, పరివ్యాప్తికి విశేష కృషి సల్పిన వ్యక్తులకు / సంస్థలకు మండలి వెంకట కృష్ణారావు పేరిట ప్రతి సంవత్సరం 'సంస్కృతి పురస్కారా'న్ని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రదానం చేస్తోంది. ఈ పురస్కారానికి వారి తనయులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారి ఆర్థిక సౌజన్యం అందిస్తున్నారు.

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్, లండన్

లండన్ కేంద్రంగా యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు అసోసియేషన్ (యుక్రా) తెలుగు భాషా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వికాసానికి ఎనలేని సేవలందిస్తోంది.

సంగీత కళానిధి డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి పవిత్ర హస్తాలతో పుష్కరకాలం క్రితం ప్రారంభమైన ఈ సంస్థ అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నిర్వహించింది.

2012లో తొలిసారిగా ప్రపంచ తెలుగు చరిత్ర మహాసభలు బ్రిటిష్ లైబ్రరీలో నిర్వహించి తెలుగు వారి మహోన్నత చరిత్రను, ప్రాచీనతను విశిష్ట సంపన్న సంస్కృతిని చాటి చెప్పిన ఘనత 'యుక్రా' దక్కించుకుంది. 2014లో యు.ఎస్.కు చెందిన 'వంగూరి ఫౌండేషన్' సహకారంతో ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు ఎంతో ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రసిద్ధ సాహితీవేత్తలు, కవులు పాల్గొన్నారు. బ్రిటిష్ పార్లమెంటు భవనంలో తెలుగు కవులను బ్రిటిష్ పార్లమెంటు సభ్యులచేత ఘనంగా సన్మానింపచేశారు.

2016లో భారత సాంస్కృతిక సంబంధాల మండలి (భారత విదేశాంగశాఖ) సహకారంతో యు.కె. మరియు యూరప్‌లోని ముఖ్య పట్టణాలలో 45 మంది కూచిపూడి కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి కూచిపూడి నాట్య ఘనతను చాటిచెప్పారు. 2017లో బ్రిటిష్ ప్రభుత్వం ఇండియా-ఇంగ్లాండ్ సాంస్కృతిక సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా భారతదేశం నుంచి వివిధ నాట్య ప్రక్రియలకు చెందిన 30 మంది సుప్రసిద్ధ కళాకారులతో ఇంగ్లాండ్‌లోని ముఖ్య పట్టణాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

2019లో సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడు శ్రీ స్వరవీణాపాణి భారతీయ సంగీతంలోని 72 మేళకర్త రాగాలను 62 గంటల 10 నిమిషాలపాటు ఏకధాటిగా పాశ్చాత్య కీ బోర్డ్‌పై ఆలపించారు. భారతదేశం గర్వించేవిధంగా ఈ కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకి ఎక్కింది. 2022లో ప్రప్రథమంగా టి.టి.డి వారి శ్రీనివాసకళ్యాణాన్ని యు.కె.తో పాటు 7 యూరోపియన్ దేశాల్లో 12 పట్టణాలలో యుక్రా ఏర్పాటు చేసింది.

ప్రతి ఏడాది తెలుగు పండగలు, బతకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తూ, కళలను పోషిస్తూ తెలుగు సంస్కృతీ, సాంప్రదాయాలను 'యుక్రా' పరిరక్ష

సకల హంగులతో కోహెడ మార్కెట్

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సకల హంగులతో కోహెడ మార్కెట్ రుపుదిద్దు కుంటున్నాడని, వ్యాపారులు, ట్రేడర్లు, రైతులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చ్జేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు.ఆసియాలోనే అత్యంత పెద్దదిగా కోహెడ మార్కెట్199 ఎకరాల్లో రూ. 403 కోట్లకు పైగా ఖర్చుతో నిర్మిస్తామన్నారు.48.71 ఎకరాల్లో షెడ్ల నిర్మాణం,కమీషన్ ఏజెంట్లు అందరికీ దుకాణాలు16.50 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీల నిర్మాణం11.76 ఎకరాలలో పండ్ల ఎగుమతులకై ఎక్స్ పోర్టు జోన్56.54 ఎకరాల్లో రహదారులు11.92 ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుమార్కెట్ నిర్మాణ ప్రణాళిక ముఖ్యమంత్రి గారి ఆమోదం తీసుకుని ప్రారంభిస్తాం మని చెప్పారు.

హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో కోహెడ పండ్ల మార్కెట్ నిర్మాణంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, హాజరైన హోంమంత్రి మహమూద్ అలీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఎంఐఎం ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, కౌసర్ మొహియుద్దీన్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాలా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అదనపు సంచాలకులు లక్ష్మణుడు, ఆర్డీడీఎం పద్మహర్ష, డీఎంఓ ఛాయాదేవి, మార్కెట్ కార్యదర్శి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలతో రాఖీ పండుగ.. బీజేపీ కార్యకర్తలకు మోదీ పిలుపు..

న్యూఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాఖీ పండుగ సందర్భంగా ముస్లింలకు చేరువ కావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ ఎంపీలకు పిలుపునిచ్చారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ముస్లింల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, వారి అభివృద్ధి కోసం చట్టాలను తీసుకొచ్చిందని తెలిపారు. పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లోని ఎన్డీయే ఎంపీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ట్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేస్తూ తన ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం వల్ల ముస్లిం మహిళలు సంతోషిస్తున్నారని, ఈ చట్టం తమకు గట్టి భద్రతను కల్పించిందని భావిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఒకరు మాట్లాడుతూ, ముస్లిం మహిళల మద్దతును కూడగట్టేందుకు రక్షా బంధన్ పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని మోదీ చెప్పారని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గంతోనూ సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని చెప్పినట్లు తెలిపారు. సమాజంలోని వివిధ వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మోదీ, బీజేపీ నేతలు ఈ సమావేశంలో వివరించారన్నారు. ముస్లింలలో వెనుకబడిన వర్గాల ప్రజలకు చేరువయ్యేందుకు మోదీ ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే.

మహిళలకు సాధికారిత కల్పన అంశంపై ఏర్పాటైన జి-20 మంత్రుల స్థాయి సమాశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 3:'మహిళల కు సాధికారిత కల్పన' అంశం పై జి-20 మంత్రుల స్థాయి సమావేశం గుజరాత్ లోని గాంధీనగర్ లో ఏర్పాటు కాగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆ సమావేశాన్ని ఉద్దేశించి ఈ రోజు న వీడియో సందేశం మాధ్యం ద్వారా ప్రసంగించారు.

సమావేశం లో పాల్గొన్న జనసమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, గాంధీ మహాత్ముని పేరిట ఏర్పడ్డ గాంధీనగర్ యొక్క స్థాపన దినం సందర్భం లో ప్రముఖుల కు స్వాగత వచనాల ను పలికారు. వారి కి అహమదాబాద్ లోని గాంధీ ఆశ్రమాన్ని సందర్శించే అవకాశం లభిస్తున్నందుకు ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. జలవాయు పరివర్తన మరియు గ్లోబల్ వార్మింగ్ వంటి అంశాల కు సత్వర మరియు దీర్ఘకాలిక పరిష్కారాల ను కనుగొనవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, గాంధీ ఆశ్రమాన్ని సందర్శించడం ద్వారా గాంధీ జీ యొక్క జీవన శైలి తాలూకు సరళత్వాన్ని మరియు స్థిరత్వం, ఆత్మనిర్భరత, ఇంకా సమానత్వం ల వంటి దూరదృష్టి తో కూడిన ఆయన ఆలోచనల ను కూడాను గుర్తెరగవచ్చు అని ప్రధాన మంత్రి వివరించారు. ప్రముఖుల కు ఆశ్రమం సందర్శన ప్రేరణాత్మకం కాగలదన్న విశ్వాసాన్ని శ్రీ నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు. దాండి కుటీర్ మ్యూజియమ్ ను కూడాను దర్శించవలసింది గా ఆయన సూచన చేశారు. గాంధీ గారు ఉపయోగించిన ఒక చరఖా అక్కడకు దగ్గరలోనే ఉన్న ఒక పల్లె లో గంగాబెన్ అనే ఒక మహిళ కు దొరికింది అని ఆయన వెల్లడించారు. అప్పటి నుండి గాంధీ గారు ఖాదీ ని ధరించడం మొదలుపెట్టారు, ఖాదీ అనేది ఆత్మనిర్భత కు మరియు సస్టేనబులిటీ కి ప్రతీక గా నిలచిపోయింది అని ప్రధాన మంత్రి అన్నారు.

"మహిళలు సంపన్నం అయిన పుడు, ప్రపంచం సమృద్ధం అవుతుంది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థిక సాధికారత అభివృద్ధి కి ఊతం గా నిలుస్తుంది, మరి వారు చదువుకొన్నారంటే అది ప్రపంచాన్ని పురోగామి పథం లోకి తీసుకు పోతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. మహిళల నాయకత్వం సమాజం లో అన్ని వర్గాల ను కలుపుకొని ముందుకు పోవడాన్ని ప్రోత్సహిస్తుంది, అంతేకాక వారు వెల్లడించే అభిప్రాయాలు ఒక సకారాత్మకమైనటువంటి మార్పునకు స్ఫూర్తి ని ఇస్తాయి అని ఆయన అన్నారు. మహిళల సాధికారిత కల్పన కు అన్నింటి కంటే ప్రభావవంతం అయినటువంటి మార్గం ఏదంటే అది మహిళల నాయకత్వం లో అభివృద్ధి ని సాధించాలి అనేటటువంటి విధానమే అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. భారతదేశం ఈ దిశ లో పెద్ద పెద్ద అడుగుల ను వేస్తూ ముందుకు సాగిపోతున్నది అని ఆయన అన్నారు.

భారతదేశం యొక్క రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము స్వయం గా ఒక ప్రేరణ దాయకమైనటువంటి ఉదాహరణ ను అందిస్తున్నారు అని ప్రధాన మంత్రి నొక్కిపలికారు. ఆమె వినమ్రమైనటువంటి ఆదివాసి నేపథ్యం నుండి తాను వచ్చి ఉంటే వుండవచ్చును, అయినప్పటికీ కూడా ప్రపంచం లో అతి పెద్ద ప్రజాస్వామ్యాని కి ఆమె సారథ్యం వహిస్తున్నారు, అంతేకాదు ప్రపంచం లో కెల్లా రెండో అతి పెద్దదైనటువంటి రక్షణ బలగాని కి సర్వోన్నత కమాండర్ గా సైతం పాటు పడుతున్నారు అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాని కి జనని అయినటువంటి ఈ దేశం లో 'వోటు వేసే హక్కు' ను ఆది నుండి భారతదేశ రాజ్యాంగం మహిళలు సహా పౌరులు అందరికీ సమానం గా ధారదత్తం చేసింది. మరి అలాగే, ఎన్నికల లో పోటీ చేసేందుకు హక్కు ను సమానత్వం ప్రాతిపదిక నే మంజూరు చేయడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఎన్నికైన మహిళా ప్రతినిధులు ఆర్థిక పరివర్తన కు, పర్యావరణ సంబంధి పరివర్తన కు మరియు సామాజిక పరివర్తన కు కీలకమైన ప్రతినిధులు గా ఉన్నారు. గ్రామ ప్రాంతాల స్థానిక సంస్థల లో ఎన్నికైన ప్రతినిధుల లో 46 శాతం మంది ప్రతినిధులు గా మహిళలే ఉన్నారు. వారి సంఖ్య 1.4 మిలియన్ గా ఉంది అని ప్రధాన మంత్రి వివరించారు. స్వయం సహాయ సమూహాల లో మహిళల కు ప్రేరణ ను అందించడం కూడాను మార్పు కు ఒక శక్తివంతమైన కారకం గా మారింది అని ఆయన నొక్కి చెప్పారు. ఎన్నికైన ప్రజా మహిళా ప్రతినిధులు మరియు స్వయం సహాయ సమూహాలు మహమ్మారి కాలం లో మన సముదాయాల కు దన్నుగా పని చేశాయి అని ప్రధాన మంత్రి వివరించారు. వారు సాధించిన కార్యసిద్ధుల ను గురించిన ఉదాహరణల ను ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, మాస్కులు మరియు శానిటైజర్ ల తయారీ, మరి అలాగే సంక్రమణ ను అడ్డుకోవడం పట్ల చైతన్యాన్ని అంకురింపచేయడం గురించి మాట్లాడారు. "భారతదేశం లో నర్సులు మరియు ప్రసూతి వైద్యం అందించే వారిలో 80 శాతాని కి పైచిలుకు మహిళలే. మహమ్మారి కాలం లో, వారు మనకు ఒకటో పంక్తి రక్షణ వ్యవస్థ గా నిలచారు. మరి వారి కార్యసాధనల ను చూసుకొని మనం గర్వపడుతున్నాం" అని ఆయన అన్నారు.

మహిళల నేతృత్వం లో అభివృద్ధి సాధన అనేది ప్రభుత్వాని కి ఒక కీలక ప్రాధాన్యం గల అంశం గా ఉంటోంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి ముద్ర యోజన లో భాగం గా సూక్ష్మ స్థాయి యూనిట్ లకు సాయపడడం కోసం ఒక మిలియన్ రూపాయల వరకు సుమారు 70 శాతం రుణాల ను మహిళల కు మంజూరు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఇదే విధం గా, స్టాండ్-అప్ ఇండియా లబ్ధిదారుల లో 80 శాతం మంది లబ్ధిదారులు గా మహిళలే ఉన్నారు. వారు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుల కోసం బ్యాంకుల నుండి రుణాల ను తీసుకొంటున్నారు అని ప్రధాన మంత్రి వివరించారు.

స్వచ్ఛమైన వంట ఇంధనం పర్యావరణాన్ని నేరు గా ప్రభావితం చేస్తుంది అని ఆయన చెబుతూ, అది మహిళల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. ఈ సందర్భ లో 'ప్రధాన మంత్రి ఉజ్జ్వల యెజన' ను గురించి ఆయన ప్రముఖం గా పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల మహిళల కు దాదాపు గా ఒక వంద మిలియన్ కుకింగ్ గ్యాస్ కనెక్కన్ లను అందించడమైంది అని తెలియజేశారు. 2014 వ సంవత్సరం నాటి నుండి పారిశ్రామిక శిక్షణ సంస్థల లోని సాంకేతిక విద్య విభాగం లో మహిళల సంఖ్య రెట్టింపు అయింది. విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం, ఇంజినీరింగ్, ఇంకా గణితం (ఎస్ టిఇఎమ్) పట్టభద్రుల లో భారతదేశం లో 43 శాతం పట్టభద్రులు గా మహిళలే ఉన్నారు. అంతేకాదు, భారతదేశం లో ఇంచుమించు నాలుగింట ఒక వంతు మంది అంతరిక్ష శాస్త్రవేత్తలు గా మహిళలే ఉన్నారు అని ఆయన వివరించారు. "చంద్రయాన్, గగన్ యాన్ మరియు మిశన్ మార్స్ ల వంటి మన ప్రతిష్టాత్మక కార్యక్రమాల సాఫల్యం వెనుక ఈ మహిళా శాస్త్రవేత్తల ప్రతిభ మరియు కఠోర శ్రమ ఉన్నాయి" అని ఆయన అన్నారు. ప్రస్తుతం భారతదేశం లో పురుషుల కంటే మహిళలు ఉన్నత విద్య కోర్సుల లో ఎక్కువ గా చేరుతున్నారు అని ప్రధాన మంత్రి అన్నారు. పౌర విమానయానం రంగం లో మహిళా పైలట్ ల శాతం అత్యధికంగా ఉన్న దేశాల లో భారతదేశం ఒక దేశం గా ఉంది, భారతదేశం యొక్క వాయు సేన లో మహిళా పైలట్ లు యుద్ధ విమానాల ను నడుపుతున్నారు అని ఆయన చెప్పారు. మన సాయుధ బలగాలన్నిటి లో మహిళా అధికారుల కు నిర్వహణ భూమికల ను ఇవ్వడం మరియు వారిని యుద్ధ రంగాల లో మోహరించడం జరుగుతోంది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కుటుంబాల కు వెన్నెముక గా మహిళలు ముఖ్య పాత్రల ను పోషిస్తున్న సంగతి ని ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొన్నారు. ప్రకృతి తో వారికి గల సన్నిహితమైన అనుబంధాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, జలవాయు పరివర్తన కు క్రొత్త క్రొత్త పరిష్కారాల ను కనుగొనడం లో కీలకమైన భూమిక ను మహిళలు పోషిస్తున్నారు అన్నారు. అమృత దేవి గారి నాయకత్వం లో రాజస్థాన్ లోని బిష్ణోయి సముదాయం 18 వ శతాబ్దం లో 'చిప్ కో ఉద్యమాన్ని' ఆరంభించి అడ్డూ ఆపు లేక చెట్ల ను నరికివేస్తున్న ధోరణి కి అడ్డుకట్ట ను వేశారు, తద్వారా భారతదేశం లో మహిళలు తొలిసారిగా ప్రముఖమైన క్లయిమేట్ యాక్షన్ కు సారథ్యాన్ని ఏ విధం గా వహించిందీ ఆయన గుర్తు కు తీసుకువచ్చారు. ఆమె ఇతర పల్లెవాసులు అనేక మంది తో పాటుగా ప్రకృతి పరిరక్షణ ఆశయ సాధన లో తన ప్రాణాల ను అర్పించివేశారు అని ప్రధాన మంత్రి తెలియ జేశారు. " 'మిశన్ లైఫ్ - లైఫ్ స్టయిల్ ఫార్ ఎన్ వైరన్ మంట్' కు భారతదేశం లోని మహిళలు ప్రధాన ప్రచార కర్తలు గా కూడా ఉన్న సంగతి ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఇదే సందర్భం లో రెడ్యూస్, రీ యూస్, రీ సైకిల్, ఇంకా రీ-పర్పస్ సంబంధి అంశాల లో మహిళల లో ఉన్న సాంప్రదాయిక జ్ఞానాన్ని గురించి ప్రధాన మంత్రి వివరించారు. అనేక కార్యక్రమాల లో భాగం గా మహిళలు సౌర ఫలకాల ను మరియు దీపాల ను తయారు చేయడం లో శిక్షణ పొందుతున్నారన్నారు. గ్లోబల్ సౌథ్ దేశాల లో భాగస్వామ్య దేశాల తో అడుగులో అడుగు వేస్తూ సాగిపోవడం తో సఫలం అయినటువంటి 'సోలర్ మామాస్' కార్యక్రమం గురించి ఆయన పేర్కొన్నారు.

"మహిళా నవ పారిశ్రామికవేత్తలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కు చెప్పుకోదగిన తోడ్పాటు ను అందిస్తున్నారు అని" ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం లో మహిళా నవ పారిశ్రామికవేత్తల భూమిక ను గురించి ఆయన మాట్లాడారు. దశాబ్దాల కు పూర్వం 1959 వ సంవత్సరం లో గుజరాత్ కు చెందిన ఏడుగురు మహిళలు ముంబయి కి వెళ్ళి ఒక చరిత్రాత్మకమైనటువంటి సహకార ఉద్యమాన్ని మొదలు పెట్టారు. శ్రీ మహిళా గృహ ఉద్యోగ్ పేరు తో నడచిన ఆ ఉద్యమం లక్షల కొద్దీ మహిళ ల జీవనాన్ని మరియు వారి యొక్క కుటుంబాల జీవనాన్ని ఎంతగానో మార్చివేసింది అని ఆయన అన్నారు. వారు తీసుకు వచ్చిన ఉత్పాదనల లో లిజ్జత్ పాపడ్ అత్యంత ప్రఖ్యాతి ని దక్కించుకొందని శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. ఆ తినుబండారం గుజరాత్ లో ఆహార పదార్థాల లో బహుశా చేరిపోయి ఉంటుందని ఆయన అన్నారు. పాడి రంగాన్ని గురించి కూడా ఆయన ఉదాహరణ గా పేర్కొంటూ, ఈ రంగం తో ముడిపడ్డ మహిళలు ఒక్క గుజరాత్ లోనే 3.6 మిలియన్ వరకు ఉన్నారని వెల్లడించారు. భారతదేశం లో దాదాపు గా 15 శాతం యూనికార్న్ స్టార్ట్-అప్స్ లో కనీసం ఒక మహిళ వ్యవస్థాపకురాలు గా ఉన్నారు అని శ్రీ నరేంద్ర మోదీ వెల్లడించారు. మహిళా నేతృత్వం లోని ఈ యూనికార్న్ ల ఉమ్మడి విలువ 40 బిలియన్ డాలర్ కు పైచిలుకు గా ఉంది అని ఆయన అన్నారు. మహిళా కార్యసాధకులు ఆదర్శమూర్తులు గా నిలచేటటువంటి ఒక వేదిక ను నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. వారు బజారుల వద్ద కు , గ్లోబల్ వేల్యూ చైన్ ల వద్ద కు చేరుకోకుండాను మరియు ఆర్థిక సహాయాన్ని అందుకోకుండాను అడ్డు నిలుస్తున్న సమస్యల ను పరిష్కరించే దిశ లో కృషి సాగవలసి ఉంది అని ఆయన అన్నారు. అదే కోవ లో, సంరక్షణ సంబంధి భారాన్ని మరియు ఇంటి పనుల తాలూకు భారాన్ని సముచితమైన పద్ధతి ని అవలంబించడం ద్వారా తొలగించాలి అని కూడా ఆయన అన్నారు.

మహిళల నవ పారిశ్రామికత్వం, నాయకత్వం మరియు విద్య అంశాల పై మంత్రుల స్థాయి సమావేశం తీసుకొంటున్న శ్రద్ధ ను ప్రధాన మంత్రి ప్రశంసిస్తూ, మహిళల్లో డిజిటల్ లిటరసీ ని, ఇంకా ఫినాన్శల్ లిటరసీ ని వృద్ధి చెందింప చేయడం కోసం 'టెక్-ఈక్విటీ ప్లాట్ ఫార్మ్' ను ప్రారంభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తన ప్రసంగాన్ని ముగించారు. జి-20 కి భారతదేశం అధ్యక్షత వహిస్తున్న ప్రస్తుత తరుణం లో 'మహిళల కు సాధికారిత కల్పన' అంశం పై ఒక క్రొత్త వర్కింగ్ గ్రూపు ను ఏర్పాటు చేసే సన్నాహాలు సాగుతూ ఉన్నాయి అని కూడా ఆయన తెలియజేశారు. గాంధీనగర్ లో ఎడతెగక సాగుతున్న ప్రయాస లు ప్రపంచ వ్యాప్తం గా మహిళల కు బోలెడంత ఆశ ను మరియు ఆత్మవిశ్వాసాన్ని అందించగలుగుతాయి అనేటటువంటి నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భారతీయ వైద్య వ్యవస్థల కింద చికిత్స పొందాలని కోరుకునే విదేశీయుల కోసం నూతన కేటగిరీ ఆయుష్ వీసాను ప్రవేశపెట్టిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఆగష్టు 3: భారతీయ వైద్య వ్యవస్థలు/ ఆయుష్ వ్యవస్థల కింద చికిత్స పొందాలనుకునే విదేశీయులకు నూతన కేటగిరీ ఆయుష్ (ఎవై)ను సృష్టించేందుకు భారత హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. భారతీయ వైద్య వ్యవస్థలు/ ఆయుష్ వ్యవస్థల కింద యోగా, సంక్షేమం, వైద్య చికిత్సల కోసం భారత్‌కు వచ్చే విదేశీయుల కోసం ప్రత్యేక వీసా పథకాన్ని ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను ఆయుష్ వీసా నెరవేరుస్తుంది.

భారతీయ వైద్య వ్యవస్థల కింద చికిత్సకు సంబంధించి వీసా మాన్యువల్‌లోని చాప్టర్ 11- మెడికల్ వీసాలో నూతన చాప్టర్ అంటే చాప్టర్ 11 ఎ- ఆయుష్ వీసాను పొందుపరిచి, అనుగుణంగా వీసా మాన్యువల్ 2019లోని వివిధ చాప్టర్లలో అవసరమైన సవరణలను చేశారు.

ఆయుష్ వ్యవస్థలు/ భారతీయ వైద్య వ్యవస్థల కింద చికిత్స కోరుకునే విదేశీయుల కోసం నూతన కేటగిరీ ఆయుష్ (ఎవై) వీసాను సృష్టించడమన్నది ఒక చెప్పుకోదగిన అడుగు అని కేంద్ర ఆయుష్, రేవులు, షిప్పింగ్ & జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద్ సోనోవాల్ అన్నారు. ఈ చొరవ భారతీయ సంప్రదాయ వైద్యాన్ని ప్రపంచ దృగ్విషయంగా మార్చాలన్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాధించాలన్న కృషిని బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రత్యేక ఆయుష్ వీసా కేటగిరీని సృష్టించడంలో కృషి చేసిన కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షాకు అభినందనలు తెలపాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

ఆయుష్ వైద్య చికిత్స కోసం భారత్‌కు ప్రయాణించాలనుకునే విదేశీయులకు వారి ప్రయాణాన్ని సులభతరం చేయడం కోసం ఒక ప్రత్యేక ఆయుష్ వీసా కేటగిరీని సృష్టిస్తామని గుజరాత్, గాంధీనగర్‌లో 2022లో జరిగిన గ్లోబల్ ఆయుష్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ సమ్మిట్ (జిఎఐఐఎస్)లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రకటించడాన్ని ఇక్కడ తప్పనిసరిగా ప్రస్తావించాలి.

ప్రభుత్వం చేపట్టిన హీల్ ఇన్ ఇండియా ఇనిషియేటివ్ (స్వస్థ భారత్ చొరవ) రోడ్‌మాప్‌లో ఆయుష్ వీసా కేటగిరీని ప్రవేశపెట్టడం ఒక భాగం. ఇది వైద్య ఉపయోగిత ప్రయాణ గమ్యస్థానంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారతదేశాన్ని ప్రపంచంలోని వైద్య పర్యాటక గమ్యస్థానంగా ప్రోత్సహించడానికి వన్ స్టాప్ హీల్ ఇన్ ఇండియా పోర్టల్‌లోను అభివృద్ధి చేయడానికి కలిసి పని చేస్తున్నాయి.

ఇటీవలి సంవత్సరాలలో భారత దేశంలో వైద్య ఉపయోగిత ప్రయాణం గణనీయమైన వృద్ధిని సాధించింది. గ్లోబల్ వెల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ (జిడబ్ల్యుఐ) విడుదల చేసిన గ్లోబల్ వెల్‌నెస్ ఎకానమీ : లుకింగ్ బియాండ్ కోవిడ్ (ప్రపంచ సంక్షేమ ఆర్థిక వ్యవస్థః కోవిడ్ ఆవల దృష్టి) ప్రకారం, ప్రపంచ సంక్షేమ ఆర్థిక వ్యవస్థ వార్షికంగా 9.9% పెరుగనుంది. ఆయుష్ ఆధారిత ఆరోగ్య సంరక్షణ & సంక్షేమ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 70 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా.

దేశీయంగా, అంతర్జాతీయంగా ఆయుష్ చికిత్స వ్యవస్థలను ప్రోత్సహించేందుకు అనేక కోణాలలో ఆయుష్ మంత్రిత్వ శాఖ పని చేస్తోంది. ఇటీలి కాలంలో పర్యాటక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐటిడిసి) , భారత ప్రభుత్వం ఆయుర్వేద, ఇతర సంప్రదాయ వైద్య వ్యవస్థల ప్రోత్సాహం కోసం కలిసి పని చేసేందుకు ఒక అవగాహనా పత్రం (ఎంఒయు)పై సంతకాలు చేశాయి.

తిరుచానారు అమ్మవారికి వెండి పాత్రలు బహుకరణ..

అమరావతి, ఆగష్టు 3: తిరుమల దేవస్థానం తిరుచానూరు (తిరుపతి) పద్మావతి అమ్మవార్ల దేవస్థానానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కేసినేని ఫౌండేషన్ అధినేత కేసినేని శివనాద్ దంపతులు వెండి పాత్రలను బహుకరించారు. తిరుచానారు దేవాలయంలో ఆహార వినియోగం కోసం వెండి పాత్రలను తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) జానకి దంపతులు బుధవారం అందజేశారు. దేవస్థానం అధికారుల ను కలిసి అమ్మవారికి బహుమతిగా ఈ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశినేని వెంకట్ పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నకిలీ యూనివర్సిటీలు

- వివిధ కోర్సుల్లో విద్యార్థులు చేరవద్దని యూజీసీ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 3: దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నకిలీ యూనివర్సిటీలు ఉన్నాయని, ఇవి ఆఫర్ చేసే డిగ్రీ సహా వివిధ కోర్సుల్లో విద్యార్థులు చేరవద్దని యూజీసీ హెచ్చరించింది. 20 నకిలీ యూనివర్సిటీల పేర్ల జాబితాను విడుదల చేసింది.

ఫేక్ వర్సిటీలు ఇవే..

-ఢిల్లీ-ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫిజికల్ హెల్త్ సైన్సెస్, కమర్షియల్ యూనివర్సిటీ లిమిటెడ్, యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, వొకేషనల్ యూనివర్సిటీ, ఏడీఆర్ సెంట్రిక్ జ్యూరిడికల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్, ఆధ్యాత్మిక్ విశ్వవిద్యాలయ

-యూపీ-గాంధీ హిందీ విద్యాపీఠ్, నేషనల్ యూనివర్సిటీ ఫర్ ఎలక్ట్రో కాంప్లెక్స్ హోమియోపతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూనివర్సిటీ (ఓపెన్ యూనివర్సిటీ), భారతీయ శిక్షా పరిషద్

-ఏపీ- క్రిస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా

-బెంగాల్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రిసెర్చ్

-కర్ణాటక- బడగన్వి సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సొసైటీ

-పుదుచ్చేరి- శ్రీ బోది అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్

-కేరళ- సెయింట్ జాన్స్ యూనివర్సిటీ

-మహారాష్ట్ర- రాజా అరబిక్ వర్సిటీ.

విద్యార్థులతో కలెక్టర్ సహపంక్తి భోజనం

ఖమ్మం, ఆగష్టు 3: (నేటినిజం ప్రతినిధి): అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం నగరంలోని ఇంద్రానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాఠశాలను తిరిగి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.మారుతి, డిఇఓ,ఎంఈఓ, స్థానిక అధికారుల ఆధ్వర్యంలో లక్కీ డ్రా

లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు: కలెక్టర్

కామారెడ్డి, ఆగష్టు 3: (నేటినిజం ప్రతినిధి): 2023-25 సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ద్వారా రిజర్వేషన్ లను ఖరారు చేయడానికి జిల్లా ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లక్కీ డ్రా తీశారు. గురువారం కామారెడ్డి ఐ.డి.ఓ.సి.లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సి, ఎస్టీ, బిసి త్రిసభ్య కమిటీ బి.మారుతి, డిఇఓ,ఎంఈఓ, స్థానిక అధికారుల ఆధ్వర్యంలో లక్కీ డ్రా చేపట్టారు. జిల్లాలో 49 మద్యం దుకాణాలకు గాను 14మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఖరారు చేశారు.

ఇందులో గౌడ కులానికి 15శాతం అనగా 7, ఎస్సీలకు 10 శాతం 5, ఎస్టీలకు 5 శాతం 2 మద్యం దుకాణాలు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. 70 శాతం అనగా 35 మద్యం దుకాణాలు జనరల్ కు కేటాయించారు. లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఉన్నాయి. గౌడ కులస్తులకు 3,10,14,26,35,43,46 దుకాణాలు, ఎస్సిలకు 5,15,19,28,37 దుకాణాలు, ఎస్టీలకు 29, 31 దుకాణాలు కేటాయింపబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ పర్యవేక్షకులు యస్.రవీంద్ర రాజు, ఎస్సి, ఎస్టీ, బిసి అధికారులు, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

"కళయే దైవం"
ఆరాధన కల్చరల్ అసోసియేషన్ 28వ వార్షికోత్సవం
విజయంలో భార్యభర్తల భాగస్వామ్యం
తేది : 08-08-2023 మంగళవారం సా॥ 5-00 గం॥లకు
వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ, హైదరాబాద్
పురస్కార గ్రహీతలు

ప్రధాని మోదీ ఇంటి పేరుపై క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదు

-కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ

న్యూ డిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రధాని మోదీ ఇంటి పేరు పై చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు క్షమాపణలు చెప్పడమంటే న్యాయ ప్రక్రియను అపహాస్యం చేసినట్టే అవుతుందన్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టు లో ఓ అఫిడవిట్ దాఖలు చేశారు. 2019లో కర్ణాటక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ.. 'దొంగలందరి ఇంటి పేరు మోదీ అని ఎందుకు ఉంటుంది' అని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్ కు రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును రాహుల్ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, ఈ కేసు 'అసాధారణమైన కేటగిరి' కిందకు రాదని, తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. 'నేను ఎలాంటి నేరానికి పాల్పడలేదు. శిక్షార్హమైన నేరం చేయలేదు. క్షమాపణలు చెప్పే తప్పు చేసి ఉంటే ఇప్పటికే చెప్పేవాడిని. ఏ తప్పూ చేయకున్నా క్షమాపణలు చెప్తే అదే పెద్ద శిక్ష అవుతుంది' అని రాహుల్ అఫిడవిట్ లో పేర్కొన్నారు. క్షమాపణ చెప్పడానికి నిరాకరించినందుకు ఫిర్యాదుదారు పూర్ణేశ్ తనను 'అహంకారి' అని పేర్కొన్నట్లు రాహుల్ తెలిపారు. తాను ఏ నేరం చేయలేదని, అయినా ప్రజా ప్రాతినిధ్యం చట్టం కింద క్రిమినల్ నేరం మోపి బలవంతంగా క్షమాపణ చెప్పించాలనుకోవడం న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. సూరత్ కోర్టు తనకు విధించిన జైలు శిక్షను నిలుపుదల చేసి.. ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని అఫిడవిట్‌లో కోరారు.

ఎఫ్ఓఐఆర్ సెంట్రల్ సెక్టార్ రెగ్యులేటర్ల కోసం "క్రాస్-సెక్టోరల్ కొలాబరేషన్: ది ఇంపెరేటివ్ ఫర్ రెగ్యులేటరీ కన్వర్జెన్స్"పై చర్చా గోష్ఠి

న్యూఢిల్లీ, ఆగష్టు 3:ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పోరేట్ అఫైర్స్ (ఐఐసిఏ)లోని ఫోరమ్ ఆఫ్ ఇండియా రెగ్యులేటర్స్ (ఎఫ్ఓఐఆర్) సెంటర్ "క్రాస్-సెక్టోరల్ కొలాబరేషన్: ది ఇంపెరేటివ్ ఫర్ రెగ్యులేటరీ కన్వర్జెన్స్" అనే అంశంపై సెంట్రల్ సెక్టార్ రెగ్యులేటర్‌ల కోసం ఒక చర్చా గోష్ఠి నిర్వహించింది. 2023 ఆగష్టు 1-2 తేదీలలో ఆగ్రాలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఎఫ్ఓఐఆర్ సభ్య సంస్థల చైర్‌పర్సన్‌లు, సభ్యులను ఒకచోట చేర్చి, అర్థవంతమైన, సమర్థవంతమైన సంభాషణలను చేపట్టింది. వివిధ రంగాల మధ్య సంక్లిష్టమైన పరస్పర అనుసంధానాన్ని పరిష్కరించే లక్ష్యంతో కేంద్ర రంగ నియంత్రణ సంస్థల మధ్య సెక్టార్-నిర్దిష్ట చర్చలపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది.

శ్రీ బి.ఎస్. భుల్లర్ (చైర్‌పర్సన్, ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ ఉ గౌరవ ఛైర్మన్, ఎఫ్ఓఐఆర్) సంస్థ ప్రయత్నాలను మెచ్చుకున్నారు. నాలెడ్జ్ పార్టనర్‌గా ఐఐసిఏ గణనీయమైన సహకారాన్ని అందించిందని అన్నారు. భారత దృష్టాంతంలో ఆరోగ్యకరమైన పోటీని నిర్ధారించడంలో పనితీరు ప్రమాణాల కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు. డాక్టర్ పి.డి. వాఘేలా (చైర్‌పర్సన్, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఉ గౌరవ ఉపాధ్యక్షుడు, ఎఫ్ఓఐఆర్) సహకార ఆవశ్యకతను నొక్కి చెప్పడం ద్వారా సెషన్‌కు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని ఏర్పరిచారు. సాంకేతిక పురోగతి, మారుతున్న కాలాలను పరిష్కరించే విధానం. మౌలిక సదుపాయాల కల్పన, సహ-భాగస్వామ్యం, సహకార నియంత్రణ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సహకారంతో సహా వివిధ సహకార మార్గాలను ఆయన సూచించారు.

విజ్ఞాన్ని ఇచ్చి పుచ్చుకోవడం ద్వారా, చైర్‌పర్సన్‌లు, సభ్యులు సంక్లిష్ట సమస్యలపై లోతైన అవగాహనను పొందారు, మరింత ప్రభావవంతమైన నియంత్రణ వ్యూహాలకు మార్గం సుగమం చేసారు. రెగ్యులేటరీ ప్యానెల్ ఉమ్మడి సవాళ్లను పరిష్కరించడానికి సహకారాన్ని పెంపొందించుకోవడం, ఉత్తమ పద్ధతులను పంచుకోవడం, భారతదేశంలో నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ల ప్రభావాన్ని పెంచడం వంటి వాటిపై ఏకగ్రీవంగా అంగీకరించింది. ఎఫ్ఓఐఆర్ సభ్య సంస్థల సెంట్రల్ సెక్టార్ రెగ్యులేటర్ల కోసం జరిగిన చర్చలు భారతదేశ నియంత్రణ ల్యాండ్‌స్కేప్ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కొత్త ఉత్సాహంతో, నిరంతర సహకారానికి నిబద్ధతతో జరిగాయి.

'75వ రామ్‌సర్ సైట్‌లు'పై పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, ఆగష్టు 3:పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంఒఈఎఫ్‌డిసిసి)కి అనుబంధంగా ఉన్న పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర పర్యావరణ అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ అధ్యక్షత వహించారు.

శ్రీ అశ్విని కుమార్ చౌబే, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి, కుమారి అగాథ సంగ్మా, పార్లమెంటు సభ్యురాలు (లోక్ సభ), శ్రీ గణేష్ సింగ్, పార్లమెంటు సభ్యుడు (లోక్ సభ), శ్రీ సునీల్ కుమార్ సోనీ, పార్లమెంటు సభ్యుడు (లోక్ సభ), శ్రీ అయోధ్యరామి రెడ్డి, పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ), శ్రీరాములు పోతుగంటి, పార్లమెంటు సభ్యుడు (లోక్ సభ), డాక్టర్ కిరోడి లాల్, పార్లమెంటు సభ్యుడు (రాజ్య సభ), శ్రీ జనార్దన్ మిశ్రా, పార్లమెంటు సభ్యుడు (లోక్ సభ), శ్రీ కోటగిరి శ్రీధర్, పార్లమెంటు సభ్యుడు (లోక్ సభ), శ్రీ మహేష్ సాహూ, పార్లమెంటు సభ్యుడు (లోక్ సభ), శ్రీ అమర్ పట్నాయక్, పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ), శ్రీ బినోయ్ విశ్వం, పార్లమెంటు సభ్యుడు (రాజ్యసభ) మరియు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో రామ్‌సర్ కన్వెన్షన్ యొక్క అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన చిత్తడి నేలల జాబితాకు 75 చిత్తడి నేలలను ప్రకటించడం ద్వారా 75వ స్వాతంత్ర్య సంవత్సరంలో భారతదేశం యొక్క ముఖ్యమైన మైలురాయిని హైలైట్ చేశారు. భారతీయ రామ్‌సర్ సైట్‌ల నెట్‌వర్క్ సుమారుగా 1.33 మిలియన్ హెక్టార్లను కవర్ చేస్తుంది. దేశంలోని తెలిసిన చిత్తడి నేల విస్తీర్ణంలో 8% పైగా ఆసియాలో రెండవ అతిపెద్దది మరియు మొత్తం నియమించబడిన రామ్‌సర్ సైట్‌ల సంఖ్య ప్రకారం ప్రపంచంలో ఐదవది. 75 చిత్తడి నేలలను రామ్‌సర్ సైట్‌లుగా గుర్తించేందుకు ఎంఒఈఎఫ్‌డిసిసి చేస్తున్న కృషిని కమిటీ సభ్యులు అభినందించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంఒఈఎఫ్‌డిసిసి ద్వారా 2023 జూన్ 5న ఇటీవల ప్రకటించిన అమృత్ ధరోహర్ కార్యక్రమం గురించి కూడా కమిటీ సభ్యులు అంచనా వేశారు. అమృత్ ధరోహర్ అనేది జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇతర చిత్తడి నేలలపై ప్రదర్శన, ప్రతిరూపం మరియు ఉన్నత స్థాయి ప్రభావాన్ని సృష్టించేందుకు రామ్‌సార్ సైట్‌ల పరిరక్షణ విలువలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక కార్యక్రమం.

జీవ వైవిధ్యం, సాంస్కృతిక వారసత్వం, ఆహారం, నీరు మరియు వాతావరణ భద్రత, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు మరియు సామాజిక శ్రేయస్సును పరిరక్షించడం మరియు పెంపొందించడం కోసం రామ్‌సర్ సైట్‌లను పరిరక్షించడం మరియు తెలివిగా ఉపయోగించడం అనే లక్ష్యంతో ఈ పథకాన్ని రాబోయే మూడేళ్లలో అమలు చేయనున్నారు. మిషన్ లైఫ్ మరియు సహభాగిత విధానం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన, అమృత్ ధరోహర్ యొక్క అమలు వ్యూహంలో జాతులు మరియు నివాస సంరక్షణ, ప్రకృతి పర్యాటకం, చిత్తడి నేలలు జీవనోపాధి, చిత్తడి నేలలు కార్బన్ వంటి నాలుగు కీలక భాగాలు ఉన్నాయి. అమృత్ ధరోహర్ అమలు వ్యూహం యొక్క సమగ్ర విధానాన్ని కమిటీ ప్రశంసించింది. చిత్తడి నేలల పరిరక్షణ సమస్యలను సమగ్ర పద్ధతిలో మరియు ఎన్‌జీఓలు, పంచాయతీలు మరియు స్థానిక సంఘాలతో కూడిన రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టాలని అంగీకరించారు.

శ్రీ భూపేందర్ యాదవ్ చిత్తడి నేలల ప్రాముఖ్యతను వివరిస్తూ చిత్తడి నేలల రక్షణ మరియు పరిరక్షణ కోసం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్రం తీసుకున్న చర్యలను వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలలో 75 ప్రదేశాలను రామ్‌సర్ సైట్‌లుగా గుర్తించడం ద్వారా భారతదేశం సాధించిన ఘనత గురించి కూడా ఆయన చర్చించారు మరియు చిత్తడి నేలలను తెలివిగా ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

శ్రీ అశ్విని కుమార్ చౌబే చిత్తడి నేలల సంరక్షణ మరియు నిర్వహణలో పంచాయితీలు మరియు యువతను భాగస్వామ్యం చేయడం యొక్క ప్రాముఖ్యతపై హైలైట్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న ఒప్పంద వివాదాలను ప్రభుత్వం వన్-టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ 'వివాద్ సే విశ్వాస్'

న్యూఢిల్లీ, ఆగష్టు 3: పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థల కాంట్రాక్టు వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యయ విభాగం "వివాద్ సే విశ్వాస్ ఎఎ (కాంట్రాక్ట్ వివాదాలు) అనే పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి 2023?-24 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్ ప్రసంగంలోని, పారా 67లో, కేంద్ర ఆర్థిక మంత్రి మరియు కార్పొరేట్ వ్యవహారాల శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రకటించారు "కోర్టులో మధ్యవర్తిత్వ తీర్పు సవాలులో ఉన్న ప్రభుత్వ మరియు ప్రభుత్వ సంస్థల ఒప్పంద వివాదాలను పరిష్కరించడానికి, ప్రామాణిక నిబంధనలతో స్వచ్ఛంద పరిష్కార పథకం ప్రవేశపెట్టబడుతుంది. ఇది వివాదాల పెండెన్సీ స్థాయిని బట్టి గ్రేడెడ్ సెటిల్మెంట్ నిబంధనలను అందించడం జరుగుతుంది"

ఆర్థిక మంత్రిత్వ శాఖ, వ్యయ శాఖ, పథకం యొక్క వివరణాత్మక మార్గదర్శకాలను సూచిస్తూ 29.05.2023న ఒక ఉత్తర్వును జారీ చేసింది. క్లెయిమ్‌ల సమర్పణకు చివరి తేదీ 31.10.2023.

కింది ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కేసులు ఈ పథకం కింద పరిష్కారానికి అర్హులు:

వివాదం యొక్క స్థితి అవార్డు క్రింది తేదీ వరకు జారీ చేయబడుతుంది

మధ్యవర్తిత్వ అవార్డు ఆమోదించబడిన తేదీ 31.01.2023

కోర్టు అవార్డు ఆమోదించిన తేదీ 30.04.2023

ఈ పథకం అన్ని దేశీయ ఒప్పంద వివాదాలకు వర్తిస్తుంది. అయితే అందులో ఒకటి భారత ప్రభుత్వం లేదా దాని నియంత్రణలో పనిచేస్తున్న సంస్థ అయి ఉండాలి.

పథకం కింద, 30.04.2023న లేదా అంతకు ముందు ఆమోదించబడిన కోర్ట్ అవార్డ్‌ల కోసం కాంట్రాక్టర్‌కు అందించబడిన సెటిల్‌మెంట్ మొత్తం కోర్టు ద్వారా అందించబడిన/ఆధారించబడిన నికర మొత్తంలో 85% వరకు ఉంటుంది.

31.01.2023న లేదా అంతకు ముందు ఆమోదించబడిన మధ్యవర్తిత్వ అవార్డుల కోసం, అందించబడిన నికర మొత్తంలో 65% వరకు సెటిల్‌మెంట్ మొత్తం అందించబడుతుంది.

పద్మశాలి రాజకీయ యుద్ధభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గ్రేటర్ వారాసిగుడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ నరేంద్ర పద్మశాలి ఆధ్వర్యంలో చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి గోడ పత్రిక ను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం తాత్కాలిక అధ్యక్షుడు రామ శ్రీనివాస్ ముఖ్య అతిథులు గా గౌరవ సలహాదారులు బూర మల్లేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దామాషా ప్రకారం యం.యల్.ఏ., యం.పి సీట్లు కేటాయించాలని డిమాండ్, రాజకీయంగా మా వాటా దక్కాల్సిందే నన్నారు. వివిధ సంఘాల నాయకులు కడియాల బలరాం, దాసి లక్ష్మి నారాయణ, అతినగరం సురేష్, గంజి శ్రీనివాస్, సీత వైద్యం,వలకాటి రాజు, పుప్పాల శ్రీనివాస్ మరియు అల్లి గోవింద్,గోలి జనార్దన్, కల్లెపల్లి రాజు, మంద వెంకట స్వామి, బల్ల గీత, కూరపాటి సుమలత, చింతకింది సుజాత, కుంటాల దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి దాడులు

-చెన్నై ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్) మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమిళనాడులో గురువారం మరోసారి దాడులు చేసింది. మంత్రి సెంథిల్ బాలాజీకి సంబంధించిన కేసులో దాడులు నిర్వహించినట్లు తెలుస్తున్నది. కోయంబత్తూరు, కరూర్‌లలో మంత్రి సెంథిల్ బినామీదారుల ప్రదేశాల్లో ఈ దాడులు నిర్వహించినట్లు ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. మనీలాండరింగ్‌కు సంబంధించి మంత్రి సెంథిల్ బాలాజీ ఇంటితో పాటు కార్యాలయాల్లో జూన్ 14న ఈడీ దాడులు జరిపింది. ఆ తర్వాత ఆయనను అరెస్టు చేయగా.. ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. అయితే, అరెస్టు అయినా సెంథిల్ బాలాజీని ప్రభుత్వం మంత్రి పదవి నుంచి ఇంకా తొలగించలేదు. మరో వైపు బెయిల్ కోసం సెంథిల్ బాలాజీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం ఈడీ స్పందన కోరింది. ఆయన విచారణ కోసం సహకరించడం లేదని, తన పదవిని దుర్వినియోగం చేసి రవాణాశాఖలో ఉద్యోగాల పేరిట కుంభకోణానికి పాల్పడ్డారని ఈడీ ఆరోపించింది. ఇంతకుముందు సెంథిల్ బాలాజీకి బెయిల్ మంజూరు చేసేందుకు మద్రాసు హైకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ బాలాజీ దంపతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

14500 'పీఎం శ్రీ' పాఠశాలలు ఆదర్శ పాఠశాలలుగా ఉద్భవిస్తాయి, ఇతర పాఠశాలలకు నాయకత్వం వహిస్తాయి

న్యూఢిల్లీ, ఆగష్టు 3:'ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా' (పీఎం శ్రీ) పేరుతో కొత్త కేంద్ర ప్రాయోజిత పథకానికి 7 సెప్టెంబర్ 2022న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జాతీయ విద్య విధానం (ఎన్ఈపీ) 2020 అమలు కోసం, నిర్దిష్ట కాలంలో ఆదర్శవంతమైన పాఠశాలలుగా ఉద్భవించడానికి, పరిసరాల్లోని ఇతర పాఠశాలలకు నాయకత్వం వహించడానికి ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగింది.

కేంద్ర/రాష్ట్ర/యూటీ ప్రభుత్వం/స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటికే నడుస్తున్న పాఠశాలల్లో కొన్నింటిని బలోపేతం చేయడం ద్వారా దేశవ్యాప్తంగా 14500కు పైగా పీఎం శ్రీ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ఈ పథకంలో నిబంధన ఉంది. పీఎం శ్రీ పాఠశాలల మొదటి దశలో, కేవీఎస్/ఎన్‌వీఎస్‌లతో పాటు 27 రాష్ట్రాలు/యూటీల నుంచి మొత్తం 6,207 పాఠశాలలు ఎంపికయ్యాయి. వీటి ద్వారా 35 లక్షలకు పైగా విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు.

కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీమతి అన్నపూర్ణ దేవి ఈ రోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం అందించారు.

6న ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అష్టలక్ష్మి సమేత మహాలక్ష్మి కమల పుష్పార్చన

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య సంఘం డబీర్ పుర, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం సహకారంతో శ్రీ అష్టలక్ష్మి సమేత మహాలక్ష్మి కమల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు సరబు లక్ష్మణ్ గుప్తా తెలిపారు.

ఈ మేరకు గురువారం ఎన్ఎన్ఎన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 6 వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఖైరతాబాద్ లోని శ్రీ వాసవి కళ్యాణ మండపం లో అధికమాసం సందర్భంగా సామూహికంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి లక్ష కమలం పూలతో అర్చన కార్యక్రమం 121 మంది దంపతులచే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రవణ స్వామి ఆధ్వర్యంలో భాస్కర యోగి చే ప్రవచనం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బోగ్గరపు దయానంద్ గుప్తా, కొలేటి దామోదర్ గుప్త లతో పాటు పెద్ద ఎత్తున వివిధ బస్తి సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్ గుప్తా కోశాధికారి లింగ ప్రకాష్ గుప్తా దయాకర్ గుప్తా వెంకటేశ్వర్లు సత్యం గుప్తా శ్రీ రామ్ గుప్తా శ్రీనివాస్ రావు వెంకట గోపాలకృష్ణ స్వర్ణలత శ్రీనివాస్ తాడిశెట్టి పశుపతి తలకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రతో ముఖర్జీ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ మధ్య అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగష్టు 3:ఫుట్‌బాల్‌క్రీడను కింది మూలాలస్థాయి నుంచి ప్రోత్సహించే విషయంలో సహకరించుకునేందుకు వీలుగా మొట్టమొదటిసారిగా సుబ్రొతో ముఖర్జీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ (ఎస్ఎంఎస్ఈఎస్) ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్)తో కలిసి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ ఎడిషన్ నుండి, జూనియర్ బాయ్స్ (యు-17) విభాగంలో సుబ్రొతో చీఏ జట్టు ఏర్పడుతుంది. ఈ జట్టు 2023-24 సీజన్ నుండి ఏఐఎఫ్ఎఫ్ యూత్ కాంపిటీషన్‌లో పాల్గొంటుంది. దీనికి తోడు ఐఎస్ఎల్, ఐ-లీగ్ మరియు ఐడబ్ల్యుఎల్ నుండి క్లబ్‌లు తమ జట్లకు ప్రాతినిధ్యం వహించడానికి సుబ్రతో కప్ నుండి ఆటగాళ్లను తీసుకుంటాయి. జాతీయ స్థాయిలో క్రీడాకారులు తమ ప్రతిభను చాటేందుకు ఇది దోహదపడుతుంది. ఏఐఎఫ్ఎఫ్ వారి వార్షిక మీడియా ప్రణాళిక మరియు క్యాలెండర్ ద్వారా సుబ్రోతో కప్‌ను కూడా ప్రమోట్ చేస్తుంది. పోటీలో వయస్సు మోసాన్ని నిరోధించడానికి, ఎస్ఎంఎస్ఈఎస్ నిపుణులను ఉపయోగించి వయస్సు నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తుంది. కోచ్‌లను అప్‌డేట్ చేయడానికి మరియు ఎడ్యుకేట్ చేయడానికి, ఢిల్లీ మరియు బెంగళూరులో చివరి రౌండ్ జట్ల కోచ్‌ల కోసం ఏఐఎఫ్ఎఫ్ ద్వారా ఎడ్యుకేషన్ వర్క్‌షాప్ నిర్వహించబడుతుంది. న్యూఢిల్లీలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఎస్ఎంఎస్ఈఎస్ సభ్యుడిగా ఎయిర్ వైస్ మార్షల్ అలోక్ శర్మ, వీఎం వీఎస్ఎం, ఏసీఏఎస్ (ఆర్గాన సెర్) మరియు ఏఐఎఫ్ఎఫ్ సెక్రటరీ జనరల్ డాక్టర్. షాజీ ప్రభాకరన్ సంతకం చేశారు. ఇద్దరు ప్రముఖులు ఈ భాగస్వామ్యంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం మూలంగా రాబోయే కాలంలో జాతీయ ఫుట్‌బాల్‌కు గొప్ప ఫలాలా వస్తాయనే నమ్మకంతో ఉన్నారు. సుబ్రొతో ముఖర్జీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ సొసైటీ (ఎస్ఎంఎస్ఈఎస్) ఎయిర్ ఫోర్స్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో 1960 నుండి ప్రతిష్టాత్మకమైన సుబ్రొతో కప్ అంతర్జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. ఇది ఒక ప్రత్యేకమైన ఫుట్‌బాల్ టోర్నమెంట్, దీనిలో గ్రాస్-రూట్ స్థాయి నుండి ప్రారంభించి అన్ని రాష్ట్రాల పాఠశాల జట్లు సబ్-జూనియర్ బాలురు (యు-14), జూనియర్ బాలురు (యు-17) మరియు జూనియర్ బాలికలు (బ-17) మూడు విభాగాలలో దేశంలో ఫుట్‌బాల్‌లో అత్యున్నత గౌరవాల కోసం పోటీపడతాయి.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభ్యాసాన్ని విప్లవాత్మకంగా మార్చిన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగష్టు 3:డిజిటల్ వినియోగం, డిజిటల్ సాధికారత ద్వారా భారతదేశాన్ని డిజిటల్ సాధికారత గల సమాజంగా, విజ్ఞానభరిత ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఉ సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.

పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో పీఎం ఈ-విద్య ఆధ్వర్యంలో డీటీహెచ్ ఛానెళ్లతో పాటు వెబ్ వేదికల ద్వారా అధిక నాణ్యతతో విద్య కార్యక్రమాలను విద్యా శాఖ అందిస్తోంది.

దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయంగా దీక్షను తీసుకురావడం జరిగింది. రాష్ట్రాలు/యూటీల్లో పాఠశాల విద్యలో నాణ్యమైన ఈ-పాఠ్యాంశాలు అందించడానికి, అన్ని తరగతులకు (ఒక దేశం, ఒక డిజిటల్ ప్లాట్‌ఫామ్) క్యూఆర్-కోడ్ ఉన్న పాఠ్య పుస్తకాలు అందించడానికి దీనిని ప్రారంభించారు. దీక్ష ఇప్పటి వరకు (25.07.2023) 524 కోట్లకు పైగా అభ్యాస సెషన్లు, 2.2 కోట్లకు పైగా నగటు రోజువారీ పేజీ వీక్షణలతో 6,125 కోట్లకు వైగా అభ్యాస నిమిషాలను పూర్తి చేసింది. ఇప్పటి వరకు దీక్షలో 3,17,496 ఈ-పాఠ్యాంశాలు ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి.

పాఠశాల విద్య కోసం 12 డీటీహెచ్ ఛానెళ్లు, ఉన్నత విద్యలో 22 స్వయం ప్రభ ఛానెళ్లు ప్రస్తుతం ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రకటన ప్రకారం, 12 డీటీహెచ్ ఛానెళ్లను 200 పీఎం ఈ-విద్య డీటీహెచ్ ఎఒ ఛానెళ్లుగా విస్తరించడం జరుగుతుంది.

ఉన్నత విద్య కోర్సుల కోసం విశ్వవిద్యాలయాలకు క్రెడిట్ బదిలీని అందించే జాతీయ వేదిక స్వయం (స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్-లెర్నింగ్ ఫర్ యంగ్ ఆస్పైరింగ్ మైండ్స్). ఎఐవోఎస్, ఎన్‌సెర్ట్ అనేవి, స్వయం కింద పాఠశాల విద్యా కోర్సులకు నేషనల్ కోఆర్డినేటర్లు. ఇవి 9 నుంచి 12వ తేదీ వరకు పాఠశాల కోర్సులను అందిస్తున్నాయి. స్వయం పోర్టల్‌లో, వీటి కింద మొత్తం 10,451 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఎన్‌సెర్ట్‌కు చెందిన 257 కోర్సులు, ఎన్ఐవోస్‌కు చెందిన 431 కోర్సులు కూడా ఉన్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ కోర్సుల కోసం 4.1 లక్షల మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా, ఎన్ఐవోఎస్ కోర్సుల కోసం 34 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు.

'డిజిటల్ ఇండియా'ను సాకారం చేసేందుకు, విద్య బహుళ మార్గాల్లో అందుబాటులో ఉండేలా, డిజిటల్/ఆన్‌లైన్/ఆన్-ఎయిర్ విద్యకు సంబంధించిన అన్ని ప్రయత్నాలను చేస్తున్నారు. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా పీఎం ఈ-విద్య కింద వీటిని నిర్వహిస్తున్నారు.

కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీమతి అన్నపూర్ణ దేవి ఈ రోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం అందించారు.

అల్బెండజోల్‌తో నులిపురుగుల నుండి రక్షణ పొందాలి.. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నారాయణ గూడా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్కరించిన సుదర్శన్

హైదరాబాద్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నూతనంగా నారాయణ గూడా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా వచ్చిన చంద్రశేఖర్ మరియు స్ ఐ నరేష్ ను శివసేన ఉద్దవ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ శాలువా తో సత్కరించారు. అనంతరం శివాజీ మహారాజ్ ప్రతిమ ను బహుకరించారు.గౌట్ గణేష్ యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ధనరాజ్ అన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కపిల్ మోరేశ్వర్‌ను కలిసిన ఏపీ సర్పంచ్‌లు

న్యూఢిల్లీ ఆగష్టు 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కపిల్ మోరేశ్వర్ పటేల్‌ను ఏపీ సర్పంచ్‌లు బుధవారం కలిశారు. టీడీపీ ఎంపీలు కనకమెడల రవీంద్ర కుమార్, కె రామ్మోహన్ నాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నేత వైబి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో కేంద్ర మంత్రితో సర్పంచ్‌లు భేటీ అయ్యారు. ఆర్థిక సంఘం నిధులను ఏపీ ప్రభుత్వం దారి మళ్లిస్తోందని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ నిధుల మళ్లింపుపై విచారణ జరిపించాలని కేంద్రమంత్రిని సర్పంచ్‌లు కోరారు. నిధులు దారి మళ్లింపులపై కేంద్రమంత్రులకు సర్పంచుల సంఘం ఫిర్యాదు చేసింది.పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని కేంద్రమంత్రికి వైబీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. వాళ్ళ వాటాగా ఇవ్వవలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని.. మరోవైపు కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లిస్తున్నారని వాపోయారు. దాదాపు వేల కోట్ల రూపాయలు దారి మళ్లించారని కేంద్ర మంత్రికి వివరించిన వైబీ రాజేంద్రప్రసాద్ వివరించారు.

దీనిపై కేంద్రమంత్రి కపిల్ మోరేశ్వర్ పటేల్ స్పందిస్తూ.. ఆందోళన చెందవద్దన్నారు. అన్ని విషయాలు పరిశీలిస్తానని తెలిపారు. గ్రామ పంచాయితీల కోసం ఇచ్చిన నిధులను వారి కోసమే ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నిధుల మళ్లింపు పై విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని సర్పంచ్‌లకు కేంద్రమంత్రి కపిల్ మోరేశ్వర్ పటేల్ హామీ ఇచ్చారు.

ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీంకోర్టులో కొనసాగుతున్న విచారణ

న్యూఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆర్టికల్ 370 రద్దు అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో అయిదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ చేపట్టింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటీషన్లపై వాదనలు వింటోంది. ఆర్టికల్ 370ని రద్దు చేసి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆర్టికల్ 370ని రద్దు చేసిన అంశంపై రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ కొన్ని పిటీషన్లు దాఖలు అయ్యాయి. సీజేఐ చంద్రచూడ్‌తో పాటు జస్టిస్ ఎస్‌కే కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లు ఆ ధర్మాసనంలో ఉన్నారు.పిటీషనర్ల తరపున కపిల్ సిబల్ వాదించారు.

ఇది చరిత్రాత్మక విచారణ అవుతుందన్నారు. 2019 ఆగస్టు 6వ తేదీన జరిగిన చారిత్రక తప్పును కోర్టు విశ్లేషించనున్నట్లు తెలిపారు.

ఈ కేసులో వాదనలు వినేందుకు కోర్టుకు అయిదేళ్లు పట్టిందని, అయిదేళ్ల నుంచి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వమే లేదన్నారు. ఈ కేసులో తన వాదనలు వినిపించేందుకు సిబల్‌కు 10 గంటల సమయాన్ని కేటాయించారు. భారత్‌లో జమ్మూకశ్మీర్ అంతర్ భాగమని, ఆ రాష్ట్ర చరిత్రను సిబల్ తన వాదనల్లో వినిపించారు.

ఈ కేసులో విచారణ చాలా రోజుల పాటు సాగే అవకాశాలు ఉన్నాయి. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏను రద్దు చేసిన అంశంపై ప్రస్తుతం కోర్టులో 20 పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

ఆర్టికల్ 370పై రాష్ట్రపతి ఇచ్చిన ఆదేశాలను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించాలని పిటీషనర్లు కోర్టులో కోరారు. ఈ కేసులో పిటీషన్ వేసిన వారిలో అడ్వకేట్ ఎంఎల్ శర్మ, కశ్మీర్ లాయర్ షకీర్ షబీర్, ఎంపీ అక్బర్ లోన్, జస్టిస్ మసూదీ, రాధా కుమార్, మాజీ జనరల్ అశోక్ మెహతా, మాజీ ఐఏఎస్ తయబ్‌జీ, అమితాబ్ పాండే, గోపాల్ పిళ్లై ఉన్నారు.ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చింది. అయితే ఆ ఆర్టికల్‌ను 2019 రద్దు చేశారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్: మోత్కుపల్లి

యాదాద్రి భువనగిరి ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి రైతన్నల సంక్షేమానికి పెద్దపీట వేసినందుకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం గర్వించేలా సీఎం కేసీఆర్ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు రైతు బీమా, ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందని ప్రశంసించారు, రైతులకు రుణమాఫీ చేయడం చాలా సంతోషమని, అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణాలు కట్టలేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ హయాంలో రైతులు మూడు పంటలు పండించుకుని సంతోషంగా ఉంటున్నారని పేర్కొన్నారు. జనరంజక పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో మరోసారి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

పాక్ ప్రధాని చర్చల ప్రతిపాదనపై స్పందించిన భారత్

న్యూఢిల్లీ, ఆగష్టు 3:భారత్‌తో చర్చలకు పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంసిద్ధత వ్యక్తం చేయడంపై ప్రభుత్వం గురువారం స్పందించింది. పాకిస్తాన్ సహా అన్ని దేశాలతో సాధారణ సంబంధాలకు ఉగ్రవాద రహిత వాతావరణం నెలకొనాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. సంప్రదింపులపై పాక్ ప్రధాని చేసిన వ్యాఖ్యలు తమ దృష్టికి వచ్చాయని, పాకిస్తాన్ సహా పొరుగు దేశాలన్నింటి తో సాధారణ సంబంధాలను తాము కోరుకుంటున్నామని, అయితే ఇందుకు సహృద్భావ వాతావరణం తప్పనిసరని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందం బాగ్చి అన్నారు.

భారత్‌తో చర్చలకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. చర్చల పట్ల పొరుగు దేశం చిత్తశుద్ధితో ముందుకొస్తే తాము సంప్రదింపు లకు సానుకూలంగా ఉన్నామని, యుద్ధమనేది ఎలాంటి ప్రత్యామ్నాయం కాదని ఆయన వ్యాఖ్యానించారు. తమ ది అణ్వస్త్ర దేశమని, అయితే తాము దుందుడుకు గా ము ందుకెళ్లమని, రక్షణ కోసమే అణ్వాయుధాలను సమీకరించుకు న్నామని చెప్పుకొచ్చా రు.గత 75 ఏండ్లలో తాము మూడు యుద్ధాల్లో పోరాడామని గుర్తుచేశారు. యుద్ధాలతో మరింత పేదరికం, నిరుద్యోగం పెచ్చుమీరడంతో పాటు విద్య, వైద్యం వంటి కీలక రంగాలకు వనరులు కొరవడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు.

మూడో విడత పవన్ వారాహి విజయ యాత్ర -విశాఖ నుంచి ప్రారంభం..

అమరావతి, ఆగష్టు 3: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మూడో విడత వారాహి విజయ యాత్ర విశాఖపట్నం నగరం నుంచి మొదలవుతుంది. ఈ యాత్ర విజయవంతం చేయడానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నాయకులతో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సన్నాహక సమావేశం నిర్వహించారు.

గురువారం ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ "ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయ యాత్ర విజయవంతంగా సాగింది. అంతకు మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలి. నాయకులు, వీర మహిళలు, జన సైనికులు అంతా సమష్టిగా పని చేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలి. యాత్రలో భాగంగా జనవాణి కార్యక్రమం విశాఖలో ఉంటుంది. అదే విధంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు చేపట్టి, సంబంధిత ప్రజలతో పవన్ కళ్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారు'' అన్నారు. త్వరలోనే మూడో విడత వారాహి విజయయాత్ర రూట్, తేదీల షెడ్యూల్ ప్రకటిస్తామని పేర్కొన్నారు

పిల్లల సంరక్షణాలయాల పర్యవేక్షణకు ఎం.ఎ.ఎస్.ఐ పోర్టల్

న్యూఢిల్లీ, ఆగష్టు 3:బాలల హక్కుల రక్షణ జాతీయ కమిషన్, ఎం.ఎ.ఎన్.ఐ పేరుతో? దేశవ్యాప్తంగా గల బాలల సంరక్షణ కేంద్రాల (సిసిఐ) నిరంతర పర్యవేక్షణ, తనిఖీలకు సంబంధించిన యాప్ ను అభివృద్ధి చేసింది. సిసిఐ ల పర్యవేక్షణ , తనిఖీలకు సమర్థవంతమైన వ్యవస్థను జువెనైల్ జస్టిస్ చట్టం 2015 కింద తీసుకువచ్చారు. ఈచట్టానికి 2021లో తగిన సవరణలు జరిగాయి . ఈ సవరణలకు అనుగుణంగా సిసిఐల పర్యవేక్షణకు ఈ సమగ్ర పోర్టల్ ను అభివృద్ధి చేశారు.

ఈ యాప్ ను , సిసిఐ పర్యవేక్షక పోర్టల్ కు అనుసంధాన చేశారు. దీనిద్వారా రిపోర్టులను తయారు చేస్తారు. ఎం.ఎ.సి.ఐ ద్వారా బాలల సంక్షేమ కమిటీలు, రాష్ట్ర తనిఖీ కమిటీలు, జిల్లా తనిఖీ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, బాలల హక్కుల రాష్ట్ర కమిషన్ల ద్వారా ఉమ్మడి తనిఖీలకు అవకాశం కలుగుతుంది. తనిఖీల తర్వాత క్రమం తప్పకుండా తదనంతర చర్యలు తీసుకుంటారు. ఇందుకు సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు రూపొందించిన వెంటనే పోర్టల్ లో అందుబాటులోకి వస్తాయి. 32 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి 24.07.2023 నాటికి 4వేలా 268 తనిఖీలు ఎం.ఎ.సి.ఐ పోర్టల్ లో పూర్తి అయ్యాయి.

ప్రతిజిల్లాలో ఒక బాలల సంక్షేమ కమిటీ ఏర్పాటు కావాలని జువెనైల్ జస్టిస్ చట్టం 2015 తప్పనిసరి చేస్తోంది. బాలల మానవ హక్కుల పరిరక్షణ, వారి సంరక్షణ, మౌలిక అవసరాల కల్పనకు వీటిని ఏర్పాటుచేయాలని చట్టం నిర్దేశిస్తోంది. మిషన్ వాత్సల్య పథకం కింద జిల్లాలలోని సిడబ్ల్యుసిలు సక్రమంగా పనిచేసేందుకు అవసరమైన మౌలికసదుపాయాలు, ఆర్థిక వనరులు కల్పిస్తోంది. సిడబ్ల్యుసిలు జువెనైల్ జస్టిస్ చట్టం 2015 లోపేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తాయి.

మిషన్ వాత్సల్య పథకం మార్గదర్శకాల ప్రకారం, 300 చదరపు గజాల విస్తీర్ణం గల రెండు గదులతో సిడబ్ల్యుసిని వాత్సల్య సదన్ లో ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తారు. సిడబ్ల్యుసి, జెజెబి లు ఒకే ప్రాంగణంలో ఉండేట్టు చూస్తారు. ప్రస్తుత బాలల సదనాలు ఉన్నచోట , తగిన స్థలం ఉంటే సిడబ్ల్యుసిలు అక్కడే ఏర్పాటు చేస్తారు. సిడబ్ల్యుసిలు ఒక రూములో పనిచేస్తే, మరో రూమ్ ను బాలలు, వారి కుటుంబాల వారు వేచి ఉండే గదిగా వాడుతారు.

ఈ సమాచారాన్ని కేంద్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరాని , రాజ్యసభకు ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

సీఎం కేసీఆర్‌ది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

హైదరాబాద్, ఆగష్టు 3:సీఎం కేసీఆర్‌ది మాటలు కాదు చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష రుణ మాఫీ చేసిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొత్తూరులో సీఎం కేసీఆర్ , మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష రుణ మాఫీ చేస్తున్న సీఎం కేసీఆర్ రైతుల గుండెల్లో నిలిచిపోతారని చెప్పారు.

గడిచిన 9 ఏండ్లుగా రైతు పక్షపాతి నిరూపించుకుంటూనే ఉన్నారని గుర్తు చేవారు. కరోనా, ఆర్థిక మాంద్యం వల్ల రుణ మాఫీ కొంత ఆలస్యం అయిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహరించకున్నా ఎన్నికల వాగ్దానం మేరకు రూ. లక్ష రుణమాఫీ చేస్తున్నారని వివరించారు. రైతులకు సహాక సహకారాలు అందించడంలో సీఎం కేసీఆర్ కు దేశంలో ఎవరూ కూడా పోటీ పడే పరిస్థితి లేదని చెప్పారు.

కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, ఎమ్మెల్సీ సత్యనారాయణ, ఎంపీటీసీ చిందకింది రాజేందర్, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాసులు, నాయకులు బ్యాగరి యాదయ్య, కమ్మరి జనార్దనచారి, రవినాయక్, కర్రోళ్ల లక్ష్మయ్య, ఆంజనేయులు, బండి శ్రవణ్ పాల్గొన్నారు.

3,295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్

అమరావతి, ఆగష్టు 3: రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో పోస్టుల భర్తీకి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొత్తం 3,295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్సిటీల్లో రెగ్యులర్ సిబ్బంది నిమామకానికి ఆమోద ముద్ర వేశారు. ఏపీపీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియలో భర్తీ చేసే పోస్టుల్లో యూనివర్సిటీల్లో 2,635 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టులు ఉన్నాయి.

రాజీవ్ ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టులను భర్తీ చేసేందుకు సీఎం జగన్ అనుమతించారు. వీటిలో లెక్చరర్లు, ప్రొఫెసర్ల పోస్టులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లో ఉన్న ఖాళీలన్నీ భర్తీ చేయాలని సీఎం సూచించారు. ఇప్పటికే కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న వారికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు ఇంటర్వ్యూలో వెయిటేజ్ ఇవ్వాలని నిర్ణయించారు. యూనివర్సిటీల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ ఉండాలంటే పూర్తిస్థాయిలో ఖాళీలన్నీ భర్తీ చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

న్యూఢిల్లీ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎట్టకేలకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. గురువారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఉదయమే జూపల్లితో పాటు పలువురు నేతలు ఖర్గే నివాసానికి చేరుకున్నారు. కాసేపటి క్రితమే జూపల్లి సహా కూచుకుల్ల రాజేశ్ రెడ్డి, వనపర్తి నేత మెగారెడ్డి, మాజీ శాసనసభ్యులు గుర్నాథ్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలకు ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.కాగా.. జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ చేరిక పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే.

ఇప్పుడు అప్పుడూ అంటూ గత రెండు నెలల నుంచి వాయిదా పడుతూనే వస్తోంది. చివరకు గత నెలలో మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించి జూపల్లిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించాలని పార్టీ వర్గాలు భావించాయి. ఈ సభకు ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా వస్తారని తెలంగాణ కాంగ్రెస్ నేతలు ప్రచారం కూడా నిర్వహించారు. అయితే భారీ వర్షాల కారణంగా ఆ సభ కూడా వాయిదా పడిపోయింది. దీంతో నిన్న (బుధవారం) జూపల్లి కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ క్రమంలో జూపల్లి సహా మిగిలిన నేతలంతా మంగళవారం సాయంత్రమే ఢిల్లీకి చేరుకున్నారు. నిన్న ఉదయం నుంచి జూపల్లి కాంగ్రెస్‌లో చేరికపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. చివరకు అనివార్య కారణాల వల్ల జూపల్లి చేరిక వాయిదా పడినట్లు కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి వెల్లడించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి ఉంది. అయితే నిన్న రాష్ట్రపతితో ప్రతిపక్ష నేతల అపాయింట్మెంట్ నేపథ్యంలో ఖర్గే బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జూపల్లి చేరిక మరోసారి వాయిదా పడింది. చివరకు ఈరోజు ఉదయం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొల్లాపూర్‌లో త్వరలోనే భారీ బహిరంగ సభ పార్టీ వర్గాలు తెలియజేశాయి.

పోలీస్ కుటుంబాలకు చెక్కులు అందజేత:పోలీస్ కమిషనర్

ఖమ్మం, ఆగష్టు 3: (నేటినిజం ప్రతినిధి): ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వి.వేంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు రూ.8 లక్షల రూపాయలు అదేవిధంగా ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఆర్.ఆనిల్ కుమార్ కుటుంబ సభ్యులకు7,87,820రూపాయల భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును గురువారం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో అక్తరూనీసాబేగం పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్లకు సంఘీభావం తెలిపిన బానోతు విజయబాయి

ఖమ్మం, ఆగష్టు 3: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండల కేంద్రంలో గత29రోజుల నుండి గ్రామపంచాయతీ వర్కర్లు చేస్తున్నసమ్మెకు మద్దతుగా వైరానియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోతు విజయభాయి గ్రామపంచాయతీ వర్కర్లకు కనీసవేతనాన్ని అమలుచేయాలని మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నభోజనాన్ని స్వయంగా వడ్డించి గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని ఎల్లవేళలా అండదండగా ఉంటానని భవిష్యత్తులో గ్రామపంచాయతీ కార్మికులు తీసుకునే ఏ కార్యక్రమానికైనా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆమె భరోసా కల్పించారు.

తల్లిని చంపిన కసాయి కొడుకు అరెస్ట్.

కరీంనగర్, ఆగష్టు 3: (నేటినిజం ప్రతినిధి): తల్లి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద చేయడం లేదని ఆస్తికోసం కిరాతకంగా చంపిన సంఘటన గన్నేరువరం మండలం గోపాల్ పూర్ గ్రామంలో బుధవారం నాడు జరిగిన విషయం విధితమే. ఈ సంఘటనలో నిందితుడు తమ్మనవేని వినోద్ (35) గ్రామం రేణిగుంట తిమ్మాపూర్ ను గురువారం నాడు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.తిమ్మాపూర్ మండలం రేణిగుంటకు చెందిన మృతురాలు తమ్మనవేణి కనకమ్మను 20 సంవత్సరాల క్రితం భర్త పదిలి వెళ్లడంతో కుటుంబ బాధ్యతలను తనే మోస్తూ వస్తున్నది. ఆమె పేరిట ఉన్న 1.20 గుంటల భూమిని ఆమె కొడుకు పేరిట రిజిస్ట్రేషన్ చేయించింది. గోపాల్పూర్ లో ఉన్న రెండు ఎకరాల భూమిని తన పేరిట చేయించాలంటూ గత సంవత్సర కాలం నుండి ఒత్తిడి చేస్తున్నాడు. తల్లి తన పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేయనందున ఇంటి నుంచి వెళ్ళగొట్టాడు. తేదీ 2-8-2023 రోజున ఆ భూమి అక్కా చెల్లెళ్ళు కాజేస్తారానే ఉద్దేశంతో తల్లి వ్యవసాయ పనులు చేస్తుండగా గోపాల్పూర్ గ్రామంలో విచక్షణ రహితంగా నాలుగుసార్లు తలపై బాధడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.ఆస్తికి సంబంధించిన తగాదాలలో ప్రభుత్వ అధికారులు కానీ కోర్టులను సంప్రదించాలి తప్ప ఇలాంటి నేరాలకు పాల్పడడం సరైంది కాదని తిమ్మాపూర్ సిఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు.ఒక ద్విచక్ర వాహనం హత్య చేయడానికి ఉపయోగించిన ఒక పారను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

హరిత ఉద్యమంతోనే పర్యావరణ పరిరక్షణ

– కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి

హైదరాబాద్, ఆగష్టు 3:పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో హరిత క్షేత్రాల అభివృద్ధి, మొక్కలు నాటడం, వృక్షాలను సంరక్షించుకోవడం ప్రధానమైన సమాజ యువత భాధ్యత అని జల్లా అదనపు కార్యదర్శి లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రధానాచార్యులు అన్నారు. ఈ రోజు ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన లియో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శిలాజ ఇంధనాల వినియోగాన్ని కట్టడి చేస్తూ, ప్రత్యామ్నాయ తరగని ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ, అడవుల నరికి వేతకు మంగళం పాడుతూ బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లియో సేవకులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ ఊటుకూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు సమాజహిత సేవలు చేయడానికి నేటి యువత ముందుకు రావాలని తెలిపారు. ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎకో, రెడ్ రిబ్బన్, కల్చరల్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ లాంటి పలు విభాగాల్లో పాల్గొంటున్న విద్యార్థినులు తమ వ్యక్తిత్వాన్ని మెరుగు పరుచుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లియో క్లబ్స్ అధ్యక్షురాలు ముస్కాన్ ఫాతిమా, కళాశాల అధ్యక్షురాలు లియో ప్రణవి, కార్యదర్శి పావని, కోషాధికారి లక్ష్మి ప్రసన్న, ఇతర లియో సభ్యులు పాల్గొని కళాశాల ఆవరణ, సమీప వీధుల్లో మొక్కలు నాటి నీరు పోశారు.

ఆహ్వానము

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

సౌజన్యంతో

తెలుగు సాహిత్య కళాపీఠం

ఓ.నెం.139/2023

(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ)

ఆధ్వర్యంలో

'సహస్ర పద్యకంఠీరవ' చిక్కా రామదాసు, సక్కుబాయి

అమృతోత్సవ (వజ్రోత్సవ) 75 వసంతాల వేడుకలు

చిక్కా రామదాసు రచించిన 'పద్యామృత వర్షిణి' గ్రంథావిష్కరణ - అంకితోత్సవం



కృతికర్త

'సహస్ర పద్యకంఠీరవ' చిక్కా రామదాసు

కృతిస్వీకర్తలు:

'ధార్మిక వరేణ్య', అవధానులు, డా॥ ఎం.పల్లి బుచ్చిరెడ్డి -శ్రీమతి కౌసల్య దంపతులు

సుప్రసిద్ధ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు (కేపిల్ కట్ట దవాఖాన)

చైర్మన్, న్యూ క్లబ్స్ రోటరీ తెలంగాణ రీజియన్ జోన్ - 2

తేది : 06 ఆగస్ట్ 2023, ఆదివారం, సా॥ 5.00 గం॥లకు

సాంస్కృతిక కార్యక్రమాలు, సా॥ 7 గం॥లకు సభాకార్యక్రమం, పురస్కార ప్రదానం

సభాస్థలి : రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్.

సహృదయులు - రసహృదయులు - సరసహృదయులు

అందరూ ఆహ్వానితులే

ముఖ్య అతిథి

గ్రంథావిష్కర్త : డా॥ కె.వి.రమణాచారి గారు ఐ.ఏ.యస్. (విశ్రాంత)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు : డా॥ ఈటెల సమ్మన్న గారు
ప్రముఖ కవి,
తెలుగు సాహిత్య కళాపీఠం కార్యనిర్వాహక అధ్యక్షులు

జ్యోతి ప్రకాశనం : డా॥ అసంత లక్ష్మి గారు
రిటైర్డ్ ప్రొఫెసర్, రైల్వే డిగ్రీ కాలేజ్

విశిష్ట అతిథులు : డా॥ మామిడి హరికృష్ణ గారు
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు
శ్రీ బైస దేవదాసు గారు
పత్రికా సంపాదకులు, నేటినిజం
డా॥ అక్కిరాజు సుందర రామకృష్ణ గారు
ప్రసిద్ధ కవి, నటుడు, గాయకుడు, విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు
శ్రీ మద్ది దివాకర్ రెడ్డి గారు
పద్మజా సంతాన సౌఫల్య కేంద్రం ఎం.డి.

గౌరవ అతిథులు : 'అభినవ దాశరథి' శ్రీ దోరవేటి (వి.చెన్నయ్య) గారు
ప్రముఖ సాహితీవేత్త, సుప్రసిద్ధ కవి
'ధార్మిక వరేణ్య' శ్రీ కురిమిళ్ళ నరసింహ గౌడ్ గారు
సుప్రసిద్ధ బల్టర్ & ప్రముఖ వ్యాపారవేత్త
'విశిష్ట సేవాభూషణ్' శ్రీ బద్దం ధనంజయ గౌడ్ గారు
తిరుమల ఫర్నిచర్ మాల్ అధినేత

సభా సమన్వయం : శ్రీ పట్టాల అశోక్
'చందనాలు' సృష్టికర్త

వందన సమర్పణ : డా॥ చిక్కా దేవదాసు
ఇందిరా గాంధి ఎక్సెలెన్సీ అవార్డు గ్రహీత

సాంస్కృతిక కార్యక్రమాలు

పేరడీ ప్రవీణ, పేరడీ కళానిధి, పేరడీ సమ్రాట్, పేరడీ సూరీడు,
పేరడీ కింగ్, హాస్య భూషణ, వికటకవిగాయక
నట శేఖర ఇత్యాది బిరుదాంకితులు
పేరడీ గురుస్వామి గారిచే పేరడీల గారడీ రివర్స్‌గేర్లో పాటలు

ప్రముఖ మిమిక్రీ కళాకారుడు వెంట్రిలాక్విస్ట్
'కళారత్న' మల్లం రమేశ్ గారిచే వినోద ప్రదర్శన

బైరి రామయ్య గారు
మరియు సుప్రసిద్ధ గాయనీగాయకులచే
సుస్వర సుమధుర రాగ రంజిత గానామృత లహరి

విశిష్ట పురస్కార గ్రహీతలు

శ్రీ మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత
శ్రీ బండకాడి అంజయ్య గౌడ్, అష్టావధాని
శ్రీ తిరుమల వెంకట స్వామి, నిరంతర వాట్సప్ కవివరేణ్యులు
శ్రీమతి శైలజా మిత్ర, ప్రముఖ సాహితీవేత్త
శ్రీ తంగెళ్ళపల్లి కనకాచారి, ప్రముఖ కవి

తెలుగు సాహిత్య కళాపీఠం

ఓ.నెం.139/2023

(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ)

ప్రధాన కార్యాలయం : 1-6-212/65/35, EWS ఫేస్ - 1,
ఎం.సి.హెచ్. కాలనీ, వెస్ట్ పార్కింగ్ట్ల, హైదరాబాద్, తెలంగాణ - 500020.

చలన భాషణే : 99637 70587, 93943 49494

email: telugusahityakalapeetham161@gmail.com fb/ telugusahityakalapeetham

గౌరవ ముఖ్య సలహాదారులు :
డా॥ కె.వి.రమణాచారి
ఐ.ఏ.యస్. (విశ్రాంత) తెలంగాణ ప్రభుత్వ సలహాదారు

గౌరవ సలహాదారులు :
డా॥ పత్రికాక మోహన్,
తెలుగు ఎడిటర్, నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం

గౌరవాధ్యక్షులు : కుర్మిళ్ళ నరసింహ్మ గౌడ్
వ్యవస్థాపకులు, అధ్యక్షులు : 'సహస్ర పద్యకంఠీరవ' చిక్కా రామదాసు
కార్యనిర్వాహక అధ్యక్షులు : డా॥ ఈటెల సమ్మన్న
ప్రధాన కార్యదర్శి : పట్టాల అశోక్
కోశాధికారి : సి.హెచ్.రవి కిరణ్
కార్యదర్శి : 'మధుర కవ' చిక్కా శంకర్
ఉపాధ్యక్షులు : డా॥ చిక్కా దేవదాసు
కార్యదర్శి : డా॥ పూల దశరథ
సభ్యులు :
చిలివేరి అశోక్
సింగిరెడ్డి హన్మంత రెడ్డి
జె.ప్రసన్న
బిల్ల లీలావతి

పలకాలి తెలుగు మాట ప్రతినోట - కనబడాలి తెలుగు వ్రాత ప్రతి చోట

గ్రామపంచాయతీ కార్మికుల వంటావార్పు..

నల్గొండ, ఆగష్టు 3: గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా గురువారం 29వ రోజు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట వంటా–వార్పు నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం భాస్కర్, నాయకులు మర్రిపల్లి బంగారి, కృష్ణ వేముల సుదర్శన్, సూరారం బిక్షమయ్య, పి సైదులు, పరశురాములు, అంజయ్య, సోమయ్య, యాదయ్య, శివరాజు, ఎల్లమ్మ, బుగ్గమ్మ, యాదయ్య, స్వామి, ధనుంజయ్, మల్లయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన బైకు.. కిందపడి వ్యక్తి మృతి

హైదరాబాద్, ఆగష్టు 3: రంగారెడ్డి జిల్లాలో ఘోరం జరిగింది. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శంకర్‌పల్లి–హైదరాబాద్ ప్రధాన రోడ్డుపై బైక్ అదుపుతప్పడంతో వాహనదారుడు కిందపడిపోయాడు. దీంతో అతను అక్కడికక్కడే చనిపోయాడు. చిట్కుల్ గ్రామానికి చెందిన ఉప్పరి కుమార్ (35) అత్తగారి గ్రామమైన మోకిలకు వచ్చి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యాడు. రోడ్డుపై తన ద్విచక్ర వాహనంతో వచ్చే క్రమంలో స్కిడ్ అయి కింద పడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికుల ద్వారా తెలిసింది.

నూలి పురుగులతో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది

–అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి

–విద్యార్థులకు నివారణ మాత్రలు పంపిణీ

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3:(నేటినిజం ప్రతినిధి): నూలి పురుగులతో రోగ నిరోధక శక్తి తగ్గి రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ లోని స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ కోటగిరి భూమాగౌడ్, కార్పోరేటర్, 40వ డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూలి పురుగుల ద్వారా రోగ నిరోధక శక్తి తగ్గుతుందని, పలు రోగాలకు దారి తీస్తుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి నూలి పురుగుల నివారణ మాత్రలను ఇవ్వడం ద్వారా పలు జాగ్రత్తలను పాటించిన వారవుతుమని తెలియశారు. ల

ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని సంరక్షించడంలో ఉత్తమంగా వ్యవహరించాలని సూచించారు. ప్రపంచంలో చాలా మంది చిన్నారులు నూలి పురుగులు ఉండడం వలన రోగ నిరోధక శక్తి కల్పోవడమే కాకుండా వారి ఎదుగుల తీవ్రంగా దెబ్బతింటుందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఐక్యరాజ్య సమితి వారు ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల ఎదుగుదలకు చేయూతనిస్తున్నారని చెప్పారు. ఇవి ఉండడం వలన పౌష్టిక ఆహారలోపం, రక్త హీనలతో ఎప్పుడు అలసటగా ఉంటారన్నారు. శారీరక పెరుగుదల మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని తెలిపారు. వీటిని అధిగమించడానికై ఈ నివారణ మాత్రలను పంపిణి చేయడం జరుగుతుందని చెప్పారు.

అనంతరం కోటగిరి భూమాగౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షించడంలో కీలకంగా వ్యవహరిస్తూ విజయవంతులు అవుతున్నారని వారు గుర్తు చేశారు. వివిధ దేశాలలో పిల్లలు వీటి ద్వారా ఎదుగుదలను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అవరోధాలను తొలగించడానికై పిల్లలకు ఈ మాత్రలను ఏడాదిలో సార్లు ఇవ్వాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్రెడ్డి సారధ్యంలో విద్యార్థులకు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చంచడం, వారికి అన్ని రకాలుగా వసతులు కల్పించడం చాలా ఆదర్శనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల ఆవిష్కరణ:మేయర్

ఖమ్మం, ఆగష్టు 3: (నేటినిజం ప్రతినిధి): స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను నగర మేయర్ పునకొల్లు నీరజ గురువారం ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీరజ ఈ బ్యాగులను ఆవిష్కరించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిషేధానికి ప్రత్యేకంగా జూట్ బ్యాగులను తయారు చేయించడం అభినందనీ యమని మేయర్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ...తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి ఏటా జ్యూట్ బ్యాగులను తయారుచేసి ప్లాస్టిక్ నిషేధానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామ న్నారు. పాఠశాల చిన్నారులలో చిన్నప్పటినుండే ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈసారి దాదాపు 50వేల రూపాయల ఖర్చుతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ఈ బ్యాగులను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హరితహారం, సీడ్ బాల్స్ పంపిణీ, జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రుల నుంచి అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాణి, మహంతి పాల్గొన్నారు.

మానసిక ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి ప్రిన్సిపల్ డా॥ వడ్లూరి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3:(నేటినిజం ప్రతినిధి): యువత క్షణికావేశాలకు గురికాకుండా మానసిక ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవాలెనని కళాశాల ప్రిన్సిపాల్, డా. వడ్లూరి శ్రీనివాస్ తెల్పారు. స్థానిక అగ్రహారం లోని సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారము నాడు ఎన్ ఎస్ ఎస్ యు ఎన్ ఐ టి ఎస్ మరియు బ్రహ్మ కుమారిస్, సిరిసిల్లా వారి సౌజన్యముతో 'స్ట్రెస్ మేనేజ్మెంట్' పై అవగాహన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించి నారు. బ్రహ్మ కుమారిస్ సంస్థకు చెందిన శ్రీలత విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించడముతో బాటు పలు పరిష్కార మార్గాలను సూచించి నారు. ప్రతి ఒక్కరు సానుకూల దృక్పదాన్ని పెంపొందించుకొని యోగా, మెడిటేషన్ సాధనాల ద్వారా జీవితములో ఎదురయ్యే ఒడిదొడుకు లను సమర్థవంతంగా ఎదుర్కొన వచ్చునని ఆమె తెల్పారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా.తిరుకోవెల శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ – కోఆర్డినేటర్ డాఎ ఎన్. రమాదేవి, బ?రహ్మ కుమారీలు శ్రీలత, యోగిని, నర్సింగరావు, సీతారాములు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.వి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్ కలశాల అధ్యాపకులు డా.. మల్లారెడ్డి, కే. రాజేష్, డా. శ్రీనివాసులు, డా. . ప్రభాకర్, అమ్జాద్ అలీ, వై . నారాయణ, వై . నర్సయ్య, డా. కె వై. కరుణ, కె. మధుబాబు, దీపిక, డా. ఆర్. అర్జున్, ఫకీర్ బాబా పంతంగి రమేష్ శర్మ, బి . రాధ, పి. గోపికృష్ణ, టి . శాంతిరాజు, జి. నిర్మల, ఎస్. దేవేనీదర్, మరియు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సాగునీటితో మారిన సాగు స్వరూపం : మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, ఆగస్టు 3 : వ్యవసాయ రంగంలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సాగునీటి రాకతో సాగు స్వరూపం మారిపోయిందన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పెద్దమందడి మండలం మోజర్ల సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ నాయకులు గురువారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయన్నారు. కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించడంతో ఎండాకాలంలోనే నీటితో తొణికిసలాడుతున్నాయన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, గ్రామ అధ్యక్షుడు సతీశ్, యువజన అధ్యక్షుడు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను పరిశీలన

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం, పరిసర ప్రాంతాల్లోని వక్ఫ్ భూములను రెవెన్యూ,వక్ఫ్ అధికారులు గురువారం సంయుక్తంగా పరిశీలించారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని పట్టణానికి చెందిన ముతవల్లి ఇష్తె ఖార్ హుస్సేన్ వక్ఫ్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సదరు వక్ఫ్ అధికారులు స్పందించి స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఆర్డిఓ, తహసీల్దార్ లు భూములను పరిశీలించాలని సర్వేయర్ రాజేందర్ ను ఆదేశించారు. ముస్లిం మత పెద్దల సమక్షంలో వక్ఫ్ అధికారులు, సర్వేయర్ లు వేములవాడ – చెక్కపల్లి రోడ్ లో 107 సర్వేనెంబర్ లో గల భూములను పరిశీలించారు.

రికార్డులను పరిశీలించి నివేదికను త్వరలో పై అధికారులకు నివేదిస్తానని సర్వే యర్ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ముతవల్లి ఇష్త ఖార్ హుస్సేన్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపా లిటీ పరిధిలోని వక్ఫ్ భూములను అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు సత్వర చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, వక్ఫ్ బోర్డు సర్వేయర్ సుజాదలీ ఖాన్, వాజిద్, అక్బర్, ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ అర్షద్ లతోపాటు కో ఆప్షన్ సభ్యులు బాబున్, పట్టణ కమిటీ కార్యదర్శి మహమ్మద్ వలి, పట్టణ మాజీ అధ్యక్షులు అంజాద్ పాషా, షేక్ యూసుఫ్, వకీల్, రాహిల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఖైదీ పట్టివేత–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 3:(నేటినిజం ప్రతినిధి): గత ఇరవైమూడేళ్ల నుండి తప్పించుకొని తిరుగుతున్న ఖైదీని వేములవాడ రూరల్ పోలీసులుపట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి పర్యవేక్షణలో సిఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ లాక్పతి, సిబ్బంది సంపత్, శ్రీనివాస్,ఎల్లగౌడ్, అంజయ్యలతో ఒక స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లెకు చెందిన సంద్రగిరి లింగయ్య అనే వ్యక్తి భార్యను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ 2000 సంవత్సరంలో పెరోల్ మీద జైలు నుండి వచ్చి 23 సంవత్సరంలుగా తప్పించుకొని తిరుగుతున్నాడని అన్నారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా ఎల్లారెడ్డిపేట్ మండలంలో పట్టుకొని వరంగల్ జైలుకి తరలించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు.

ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారం 2023కై కథ సంపుటాలకు ఆహ్వానం

అరసం వరంగల్ వారు ప్రతి సంవత్సరం ఒక్కో సాహిత్య ప్రక్రియకు ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారం ప్రదానం చేయుట మీకు తెలిసిందే. 2023 సంవత్సరంకు గాను కథలకు ప్రదానం చేయుటకు నిర్ణయించనైనది కావున కథ సంపుటాలను ఆహ్వానిస్తున్నాం .

–నిబంధనలు

1) సంపుటాలు మాత్రమే పంపాలి సంకలనాలు (collections) స్వీకరించబడవు. 2)2019జూలై నుండి 2023 జూన్ వరకు ప్రచురించినవై ఉండాలి. 3)మొదటి ముద్రణలు మాత్రమే పంపాలి. 4)నాలుగు ప్రతులు పంపాలి. 5)ప్రతులు చేరవలసిన చివరి తేది 31 ఆగస్టు 2023, 6)అన్ని ప్రాంతాల వారు పంపవచ్చు. 7)ఎంపికైన గ్రంథకర్త కు అక్టోబర్ 2023లో హనుమకొండలో జరుగు ప్రత్యేక కార్యక్రమంలో రూ?5000/– నగదు,శాలువ,జ్ఞాపిక తో పురస్కారం ప్రదానం చేయనగును. 8)పుస్తకాలు పంపవలసిన చిరునామా

నిధి,ఇంటి నెంబర్,2 – 4 – 1449,అశోక కాలని , హనమకొండ 506001 (తెలంగాణ). ఫోన్ ,9701000306

రచయితలు సకాలంలో వారి కథ సంపుటాలు పంపవలసినదిగా అరసం వరంగల్ అధ్యక్షులు నిధి,ప్రధాన కార్యదర్శి పల్లేరు వీరస్వామి గారలు ప్రకటనలో కోరారు

బాలికపై సామూహిక లైంగికదాడి?

–బొగ్గు కొలిమిలో కాలిన స్థితిలో బాలిక మృతదేహం..

జైపూర్ ఆగష్టు 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: ఒక బొగ్గు కొలిమిలో కాలిన స్థితిలో ఉన్న బాలిక మృతదేహాన్ని గుర్తించారు. ఆమెపై సామూహిక లైంగికదాడికి పాల్పడి అనంతరం హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌లోని భిల్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం ఒక మహిళ, 14 ఏండ్ల కుమార్తె కలిసి పశువులను మేపేందుకు పొలాలకు వెళ్లారు. ఆ మహిళ పశువులు ఇంటికి తిరిగి రాగా, ఆ బాలిక మాత్రం రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆ బాలిక కోసం వెతికారు. బొగ్గు కొలిమి ఉన్న చోట ఆమె కాలి పట్టాలు, చెప్పులు కనిపించాయి. అలాగే బొగ్గు కొలిమిలో కాలిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని వారు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.కాగా, పోలీసులు ఆ బొగ్గు కొలిమి వద్దకు చేరుకున్నారు. అందులో ఉన్న కాలిన మృతదేహం అవశేషాలను పరిశీలించారు. ఫోరెన్సిక్ సిబ్బందిని రప్పించి నమూనాలు సేకరించారు. డీఎన్ఏ పరీక్షకు వాటిని పంపుతామని పోలీసులు తెలిపారు. బాలికపై సామూహిక లైంగికదాడికి పాల్పడిన తర్వాత ఆమెను హత్య చేసి మృతదేహాన్ని బొగ్గు కొలిమిలో కాల్చివేసి ఉంటారని అనుమానిస్తున్నారు. గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.